

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :187 | శనివారం అక్టోబర్ 31, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. మణికొండ, రాయదుర్గం, షేక్‌పేట, తుర్కయంజాల్, మన్నెగూడ, రాగన్నగూడ, కాప్రా, కీసర, నాగారం, టోలిచౌకి, లంగర్‌హౌస్, కార్వాన్, రాజేంద్రనగర్, యూసుఫ్‌గూడా, వెంగళరావునగర్, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. దీంతో ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్తున్న ఉద్యోగులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.



- రూ.50 వేల కోట్ల విలువైన భూములకు రక్షణ.
- మూడేళ్లలో రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడాం.
- భూముల విక్రయ నిధులు విద్య, వైద్యం, సాగునీటి అభివృద్ధికి వినియోగం.
- భూ ఆక్రమణలపై నిరంతర న్యాయపోరాటం.
- బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సీఎం సవాల్.

2లో



దేశం సంక్షోభంలో ఉంటే.. వారు సంతోషిస్తారు

విపక్షాలపై మోదీ ఆగ్రహం

- ఎరువులు, గ్యాస్ కొరతపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శ.
- ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నమని ఆరోపణ.
- రైతులపై ఎరువుల ధరల భారం పడనివ్వం.
- పీఎం కిసాన్ 24వ విడత నిధులు విడుదల.
- 9.34 కోట్ల మంది రైతులకు లబ్ధి.
- రైతుల ఖాతాల్లో రూ.19 వేల కోట్ల జమ.

2లో



- ఆర్థిక వృద్ధి ఫలాలు సామాన్యులకు అందాలి: భట్టి విక్రమార్క
- యువతకు ఉపాధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించాలి.
- హైదరాబాద్ అభివృద్ధి ఇతర జిల్లాలకూ విస్తరించాలి.
- పర్యావరణ పరిరక్షణతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం.
- మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి పర్యావరణ సమతుల్యత ముఖ్యం.
- మహిళా సంఘాలు, స్వచ్ఛ ఇంధనానికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.
- 8 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.

2లో

బీఆర్ఎస్ నేతల భూభాగోతాలు కోకొల్లలు: మంత్రి పొంగులేటి

మియాపూర్ భూముల వెనుక కుట్రలు సుప్రీంకోర్టు తీర్పుతో బట్టబయలు

- 560 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించింది



2లో

బోట్లు కొట్టుకుపోయి

తీవ్రంగా నష్టపోయాం..

చంద్రబాబుకు మొరపెట్టుకున్న మత్స్యకారులు



2లో



అర్నబ్ ఎఫెక్ట్..

మరికొన్ని రైళ్లు రద్దు

అర్నబ్ తుపాను అనంతరం నెలకొన్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పలు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వేశాఖ తెలిపింది. శుక్ర, శని, ఆదివారాల్లో మొత్తం 6 రైళ్లను రద్దు చేసినట్లు పేర్కొంది. శుక్రవారం కొన్ని రైళ్లను రీషెడ్యూల్ చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు NTES, RailOne, IRCTC, రైల్వే ఎంక్వైరీ నంబర్ 139 ద్వారా రైలు స్థితిని ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని రైల్వేశాఖ కోరింది.

అర్నబ్ తుపాను నష్టంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష



అమరావతి: కాకినాడ జిల్లాలో అర్నబ్ తుపాను నష్టంపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ (ఘుఘుఅ ఖుఖ్రీఘుఅ) సమీక్ష నిర్వహించారు. అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఇతర అధికారులతో సమీక్షించారు. తుపానుతో జరిగిన నష్టం, పునరుద్ధరణ చర్యలపై ఆరా తీశారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలపై పవన్ ప్రత్యేకంగా చర్చించారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో జిల్లా ఎస్పీ బిందుమాధవ్, మత్స్యకారులు, రైతులు పాల్గొన్నారు.

సేవా లోపానికి రెడ్‌బస్, కేవీఆర్ ట్రావెల్స్‌కు జరిమానా



2లో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

విదేశీ హస్తంపై అప్పుడూ ఇప్పుడూ అదే గోల!

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ ఆచితూచి మాట్లాడుతారు. వర్తమాన భారతీయ ప్రజా జీవితంలో ప్రభావశీల, ప్రాబల్య రాజకీయ, సైద్ధాంతిక శక్తిగా ఉన్న సంఘ్ పరివార్ సర్ సంఘ్‌చాలక్ నోటి నుంచి వచ్చే ప్రతి మాటకూ ప్రాధాన్యం, అంతకుమించి గౌరవం ఉంది. ఈ కారణంగానే భగవత్ తాజా హెచ్చరిక నిశిత పరిశీలనకు అర్హమైనది. నాగపూర్‌లో వార్షిక దసరా ఉపన్యాసాన్ని వెలువరిస్తూ 'పాశ్చాత్య ప్రపంచం నుంచి ఒక తుఫాను వచ్చిందనీ, అది మన సమస్త సాంస్కృతిక వ్యవస్థలను, మర్యాదలను, సంస్కారాలను రూపుమాపుతోందనీ; ఫ్రాన్స్, అల్బేనియా బంగ్లాదేశ్, నేపాల్ దేశాలలో ఇటీవల సంభవించిన సంఘటనల్లో విదేశీ శక్తుల ప్రమేయం ఉన్నదని, భారత్‌నూ అస్థిరపరచడాన్ని అవి లక్ష్యంగా పెట్టుకున్నాయని భగవత్ హెచ్చరించారు.

మన దేశానికి విదేశీ శక్తుల నుంచి ముప్పు ముంచుకొస్తుందన్నదే భగవత్ హెచ్చరిక సారాంశం. అయితే అందుకు రుజువులు ఏవీ? ఎక్కడ ఉన్నాయి? ఆ కుటిల విదేశీశక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న వారి పేర్లనూ ఆయన వెల్లడించలేదు. విదేశీకుట్రలు, కుహకాలను నిర్ధారించే ఎటువంటి డాక్యుమెంట్లనూ ఆయన బహిర్గతం చేయలేదు. దేశీయ ఆందోళనకారులకు విదేశీ శక్తుల నుంచి నిధులు అందుతున్న జాడ కూడా లేదు. ఆయన కేవలం ఒక ఆరోపణ చేశారు. దేశంలో, ముఖ్యంగా యువ భారతీయులలో నెలకొన్న అశాంతికి ఒక సాకును మాత్రమే అది ప్రతిపాదించింది. క్షమించండి భగవత్ గారూ, మీరు ఈ విషయంలో ఘోరంగా పొరపడ్డారు.. భారత్ ఏమిటి? అది ఫ్రాన్స్ కాదు, నేపాల్ కాదు, బంగ్లాదేశ్ కాదు, లేదా మీ జాబితాలో ఉన్న మరే దేశమూ కాదు. ప్రతి సమాజమూ తన సొంత రాజకీయ గతిశీలతను, సామాజిక ఉద్రిక్తతలను, నిరసనలను అనివార్యం చేసిన తక్షణ కారణాలను కలిగి ఉంటుంది. ఒక దేశంలో సంభవించిన వీధి నిరసనలు మరో దేశంలో, ముఖ్యంగా అపార వైవిధ్యత ఉన్న సువిశాల భారతదేశంలో యథాతథంగా పునరావృతం కావు, కాబోవు. విభిన్న దేశాలలోని నిరసనల తీరుతెన్నులే వాటన్నిటి వెనుక ఒక ఉమ్మడి విదేశీ కుట్ర ఉన్నదని సూచించడం కాకతాళీయతను కారణత (కార్యకారణ సంబంధం)గా గందరగోళపడటమే అవుతుంది.

'విదేశీ హస్తం' మనకు అపరిచితమైనదా? కానేకాదు. దానికి దశాబ్దాల చరిత్ర ఉన్నది. మన ప్రభుత్వాలు ముఖ్యంగా ఇబ్బందికరమైన వాస్తవాలను సమర్థంగా ఎదుర్కోలేకపోతున్నప్పుడు ప్రజలను విదేశీశక్తులు రెచ్చగొడుతున్నాయని ఆరోపించడం పరిపాటిగా ఉన్నది. రాజకీయ అసమ్మతిని సహేతుకంగా వివరించడం అసాధ్యమైపోయినప్పుడు పాలకులకు ఆత్మపరిశీలన చేసుకోవడానికి బదులు తమను అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతోందని ఆక్రోశించడం మన రాజకీయాలలో సర్వసాధారణ విషయమై పోయింది. 1970లలో ఇందిరాగాంధీ పాలనను గుర్తు చేసుకోండి. ప్రజాందోళనలను, రాజకీయ వ్యతిరేకతను విదేశీ జోక్యం అనే అద్దంలోనే చూడడం జరిగేది.

వర్తమానానికి వద్దాం. కేవలం కొద్ది నెలల క్రితమే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ వివాదంపై ప్రభుత్వ ప్రతినిధులు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో చర్చలు జరిపారు. ఇప్పుడు అదే జెన్‌జీ నాయకత్వంలో జరుగుతోన్న నిరసన ఉద్యమాన్ని విదేశీ కుట్ర కోణంలో చూస్తున్నారు మారిందేమిటి? సీజేపీకి విదేశీ శక్తుల నుంచి నిధులు అందుతున్నాయని ధ్రువీకరించే రుజువులు లభించాయా? లేక రాజకీయ లబ్ధికి తోడ్పడే 'విదేశీ హస్తం' సిద్ధాంతం తిరుగులేనిదిగా ఉపయోగపడుతున్నదా?

మోహన్ భగవత్‌కు, ప్రభుత్వానికి ఒక సూటి ప్రశ్న: విదేశీ నిధులతో జరుగుతోన్న కుట్రలో ప్రతిపక్ష నాయకులు, విద్యార్థి ఉద్యమకారులు, వీధి నిరసనకారులు భాగస్వాములు అయితే ఆ విషయాన్ని ఎందుకు నిరూపించరు? భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో శక్తిమంతమైన దర్యాప్తు సంస్థలు ఉన్నాయి. చట్టవిరుద్ధమైన విదేశీ నిధులకు విశ్వసనీయమైన నిదర్శనాలు ఉన్నా, లేదా దేశాన్ని అస్థిరత్వం పాలు చేసేందుకు ఒక సమన్వయపూర్వక ప్రయత్నం జరుగుతున్నట్టు రుజువులు ఉన్నా, నిజానిజాల నిర్ధారణ చేసే బాధ్యతను దర్యాప్తు సంస్థలకు అప్పగించాలి. దర్యాప్తులో దోషులుగా రుజువయినవారిపై చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలి.

భగవత్ వాదనతో సమస్యేమిటంటే అసమ్మతికి దారితీసిన దేశీయ కారణాలను అది అలక్ష్యం చేస్తున్నది. సీజేపీ ఒక రాజకీయ శూన్యంలో ఆవిర్భవించలేదు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌లపై వెల్లువెత్తిన ప్రజాగ్రహం, 'నిరుద్యోగ' యువత తీరుతెన్నులపై భారత ప్రధాన న్యాయమూర్తి వివాదాస్పద వ్యాఖ్యతో మరింత అధికమైన సందర్భంలో సీజేపీ ప్రభవించింది. ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ప్రక్రియలు, ఆ రాజ్యాంగ సంస్థ అత్యున్నత అధికారుల మధ్య విభేదాలపై ఒక జాతీయ దినపత్రికలో వెలువడిన ఒక పరిశోధనాత్మక వార్తా కథనం లేవనెత్తిన ప్రశ్నలే రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న 'ఓట్ చోరీ' ఉద్యమానికి ప్రధాన అస్త్రాలుగా ఉన్నాయి. ఇవి స్పష్టంగా గుర్తించదగిన దేశీయ పరిణామాలు. వీటిపై నిశిత పరిశీలనతో కూడిన చర్చ జరగవలసి ఉన్నది. దీనిపై శ్రద్ధ చూపకుండా నిరసనలు ఒక విదేశీ కుట్రలో భాగమని కొట్టివేయడం అవి లేవనెత్తిన ప్రశ్నలను సహేతుకంగా ఎదుర్కోవడాన్ని తప్పించుకోవడమే అవుతుంది.

నిరుద్యోగం, అవినీతి, పరీక్షల్లో అక్రమాలు, రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తి క్షీణించడంపై ఆగ్రహం వ్యక్తం చేసేందుకు విదేశీ శక్తుల ప్రోద్బలం ప్రజలకు అవసరం లేదు. తమ భవిష్యత్తు గురించి కలవరపడేందుకు యువతకు దేశ సరిహద్దుల ఆవల నుంచి ఆదేశాలు అవసరం లేదు. ప్రజల్లో రాజకీయ అసంతృప్తి ఉన్నది, సందేహం లేదు. అది తరచూ వీధుల్లో నిరసన ప్రదర్శనలుగాను, కించిత్ హింసాత్మకంగాను వ్యక్తమవుతోంది. అయినంత మాత్రాన రాజకీయ అసంతృప్తి అనేది న్యాయ విరుద్ధమెలా అవుతుంది? శాంతియుతమైన నిరసనల చట్టబద్ధత నిరాకరించేందుకు, ఆందోళనలకు వ్యతిరేకంగా చేపట్టిన కఠిన చర్యలను సమర్థించుకునేందుకు విదేశీ--హస్తం కథనాలను ప్రభావశీలంగా ఉపయోగించుకోవచ్చు. చట్టవిరుద్ధ కార్యకలాపం, న్యాయసమ్మతమైన నిరసన మధ్య భేదాన్ని గుర్తించే విచక్షణను చూపడమే ఒక ప్రజాస్వామిక వ్యవస్థ సార్థకత. చట్టాలను ఉల్లంఘించి నిరసనకారులకు విదేశీ శక్తుల నుంచి చట్ట విరుద్ధంగా నిధులు అందుతున్నట్టు రుజువులు ఉంటే వాటిని ప్రజలకు బహిర్గతపరచాలి. న్యాయవిహితమైన అసమ్మతిని కుట్రలు, కుహకాలకు నిదర్శనంగా భావించడం ప్రజాస్వామ్య స్వాభావిక లక్షణం ఎంతమాత్రమూ కాదు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పౌరుడు జాతిని వ్యతిరేకించకుండానే ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించగలుగుతాడు; ఒక విద్యార్థి ఒక కుట్రలో భాగస్వామి కాకుండానే పరీక్షా విధానాన్ని ప్రశ్నించగలుగుతాడు; ప్రతిపక్ష నాయకుడు ఒకరు రాజ్య వ్యవస్థకు విరోధి కాకుండానే ఎన్నికల సంఘాన్ని సవాల్ చేయగలుగుతాడు. నిజానికి అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించే స్వేచ్ఛ ఉండటమనేది-- ఎటువంటి మినహాయింపులు లేకుండా సందేహరహిత విధేయతను డిమాండ్ చేసే పాలనా వ్యవస్థ నుంచి ఒక ప్రజాస్వామిక సమాజాన్ని వేరుపరుస్తుంది, విశిష్టం చేస్తుంది.

ఆందోళనకారులకు విదేశాల నుంచి నిధులు అందుతున్నాయన్న విషయాన్ని చర్చిస్తున్నాం కదా. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు సమకూరుతున్న నిధుల విషయంలో మరింత పారదర్శకత ఉండాలన్న ప్రతిపాదనను, బహుశా, భగవత్ సైతం స్వాగతిస్తారని భావిస్తాను. సంఘ్ సామాన్య సంస్థ కాదు. శాఖలు, కార్యకర్తలు, కార్యకలాపాల పరంగా చాలా విస్తృతమైన సంస్థ అది. అటువంటి సంస్థ దైనిక కార్యకలాపాలకు సైతం అర్థిక వనరులు పుష్కలంగా ఉండితీరాలి. సంఘ్‌కు ఆ ఆర్థిక కలిమి, బలిమి ఎలా లభిస్తోంది? తన ఉనికిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించుకుని చట్టబద్ధంగా నిధులు సమీకరించుకునే హక్కు ఆరెస్సెస్‌కు ఉందా లేదా అన్నది ప్రశ్న కాదు. ఇతర సంస్థలు నిధులు సమకూర్చుకోవడంలో పాటించి తీరాలని నిర్దేశిస్తున్న పారదర్శకతా ప్రమాణాలు ప్రతి ఒక్క సంస్థకూ వర్తిస్తాయా లేదా అన్నదే ఇక్కడ అసలు ప్రశ్న.చివరగా ఒక చారిత్రక జ్ఞాపకాన్ని ప్రస్తావిస్తాను. 1973--74లో నరేంద్ర మోదీ ఒక యువ కార్యకర్త. గుజరాత్ నవ్ నిర్మాణ్ ఉద్యమం చెలరేగిన కాలమది. వీధి రాజకీయాలు ప్రప్రథమంగా నరేంద్ర మోదీ అనుభవంలోకి వచ్చిన సందర్భమది. గుజరాత్ పాలనా వ్యవస్థలో అవినీతిని ఎండగట్టిన ఆ ఉద్యమం అంతిమంగా కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కారణమయింది. ఆ ఉద్యమంలో పాల్గొన్న అసంఖ్యాక యువజనులను విదేశీ నిధులు అందుకున్న విద్రోహులు అని యువ మోదీ ఆక్షేపించారా? ఆ ఉద్యమ లక్ష్యాలకు బాహ్యశక్తులు ఏవైనా మద్దతునివ్వడం జరిగి ఉంటే, ఆ యువ ఆందోళనకారుల డిమాండ్లు తక్కువ చట్టబద్ధమైనవి అవుతాయా?సరళమైన విషయమిది. ప్రభుత్వాలు మారుతాయి, రాజకీయ విధేయతలూ మారుతాయి. అయితే నిరసన తెలిపే హక్కు అనేది నిరసనకారులు అధికారంలో ఉన్నవారికి మద్దతుదారులై ఉండటంపై ఆధారపడి ఉండదు, ఉండకూడదు. కనుక భగవత్ గారూ, భారతీయ యువజనులు వీధుల్లో కదను తొక్కుతున్నంత మాత్రాన భారత ప్రజాస్వామ్యానికి ముంచుకొస్తున్న ప్రమాదమేమీ లేదు.

ఎడిటర్ చైతన్య

మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు.

మొదటిపేజీ తరువాయి

మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు.. రూ.50 వేల కోట్ల భూములకు రక్షణ: సీఎం రేవంత్ రెడ్డి

కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల భూ ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకున్నాం.. మూడేళ్లలో రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములను కాపాడాం

మియాపూర్ భూముల విక్రయంతో వచ్చే నిధులను విద్య, వైద్యం, సాగునీటి రంగాల అభివృద్ధికి వినియోగిస్తాం

మియాపూర్‌లో సుమారు రూ.50 వేల కోట్ల విలువైన భూములు ప్రభుత్వానికే చెందుతాయని సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ తీర్పు ప్రభుత్వ భూముల పరిరక్షణకు కీలక విజయమని పేర్కొంటూ సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మియాపూర్ భూముల వ్యవహారంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల పరిరక్షణకు తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన బంధువు దామోదర్ రావు, గోల్డ్ స్టోన్ ప్రసాద్ ద్వారా మియాపూర్ భూములను కొల్లగొట్టేందుకు ప్రయత్నించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంలో దామోదర్ రావుకు ముందుగానే విలాసవంతమైన కార్లను లంచంగా ఇచ్చారని, కేసీఆర్‌కు నగదు రూపంలో ముడుపులు అందాయని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని విలువైన భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించారని విమర్శించారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భూ ఆక్రమణలపై పోరాడినందుకే తనపై కక్ష కట్టి జైలుకు పంపించారని సీఎం ఆరోపించారు.

మియాపూర్ భూముల పరిరక్షణ కోసం ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించామని, తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో భూములను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

భూముల విక్రయంతో అభివృద్ధి పనులు

మియాపూర్ భూములను విక్రయించడం ద్వారా వచ్చే నిధులను నీటిపారుదల, విద్య, వైద్యం తదితర కీలక రంగాల అభివృద్ధికి వినియోగిస్తామని సీఎం ప్రకటించారు. ఈ అంశాన్ని మంత్రివర్గంలో చర్చిస్తామని చెప్పారు. వనరుల సమీకరణ కోసం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం భూముల విక్రయం, తద్వారా సమకూరే నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధ్యయనం చేస్తుందని వెల్లడించారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సుమారు రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రక్షించామని రేవంత్ రెడ్డి తెలిపారు.

పలు ప్రాంతాల్లో భూ ఆక్రమణలను అడ్డుకున్నాం

ఐఎంజీ భూములను భలేరావు కుటుంబ సభ్యులతో కుమ్మక్కై కేటీఆర్ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని, న్యాయపోరాటం ద్వారా వాటిని అడ్డుకున్నామని సీఎం ఆరోపించారు. కంచె గచ్చిబౌలి, మామిడిపల్లి భూముల విషయంలోనూ బీఆర్ఎస్ నాయకుల ప్రయత్నాలను న్యాయపోరాటంతో అడ్డుకున్నట్లు చెప్పారు.

గుర్రంగూడ అటవీ భూములను కేటీఆర్ అనుచరులు ఆక్రమించేందుకు ప్రయత్నించగా సుప్రీంకోర్టులో పోరాడామని, అవి అటవీ భూములేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని తెలిపారు. మంచిరేవులలో 143 ఎకరాల భూమిని కేటీఆర్ రాయలసీమ బిల్డర్స్‌తో కలిసి కబ్జా చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఆ భూములను కాపాడటమే కాకుండా పోలీసుల పిల్లల కోసం అక్కడ పాఠశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగించారని, సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేసి ఆ భూములను రక్షించామని వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ బీఆర్ఎస్ నాయకుల భూ ఆక్రమణలను అడ్డుకున్నట్లు వివరించారు. హరీశ్ రావు మామ హనుమంతరావు ఆక్రమించిన భూముల సర్వేకు అధికారులు ప్రయత్నిస్తుంటే వారిని అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ వ్యవహారంలో కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారని ఆరోపించారు. భూ ఆక్రమణల అంశంపై బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అనేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శాసనసభలో ఈ అంశంపై చర్చించి చర్యలు తీసుకోవాలని ప్రయత్నిస్తే బీఆర్ఎస్ నాయకులు స్పందించడం లేదన్నారు. మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ ఆ పార్టీ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కనీసం రెవెన్యూ అధికారులను కూడా ఎందుకు అభినందించడం లేదని నిలదీశారు. పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై ఉమ్మడి రాష్ట్రంలో కేసులు వేసిన కేసీఆర్, హరీశ్ రావులు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎవరిపై కేసులు వేశారో వారితోనే లాలూచీ పడ్డారని ఆరోపించారు. మియాపూర్ భూముల విషయంలో

బీఆర్ఎస్ నేతల భూభాగోతాలు కోకొల్లలు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేతల భూభాగోతాలు కోకొల్లలుగా ఉన్నాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మియాపూర్ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో గత ప్రభుత్వ హయాంలో జరిగిన కుట్రలు బట్టబయలయ్యాయని అన్నారు. ప్రభుత్వ భూములను కాజేయడానికే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దగాకోరు ధరణి విధానాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు.

మియాపూర్‌లో సుమారు రూ.30 వేల కోట్లకు పైగా విలువ చేసే 560 ఎకరాల భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం ప్రయత్నించిందని పొంగులేటి ఆరోపించారు. నమస్తే తెలంగాణ పత్రిక ఎండీ దామోదర్ రావుకు ఎస్ క్లాస్ బెంజ్ కారును బహుమతిగా ఇచ్చిన రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఈ భూములను అప్పగించేందుకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు.

రేవంత్ రెడ్డి పోరాటంతో భూములకు రక్షణ

ఈ భూముల వ్యవహారాన్ని అప్పట్లో టీపీసీసీ అధ్యక్షుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలుగులోకి తీసుకొచ్చారని మంత్రి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మియాపూర్ భూముల పరిరక్షణ కోసం అనుభవజ్ఞులైన న్యాయవాదులతో సుప్రీంకోర్టులో బలమైన న్యాయపోరాటం చేయించారని తెలిపారు.

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తాజాగా ఆ భూములు ప్రభుత్వానివేనని తీర్పు వెలువరించడం ప్రజా ప్రభుత్వానికి గొప్ప విజయమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూ ఆక్రమణల ప్రయత్నాలకు వ్యతిరేకంగా న్యాయస్థానాలు తీర్పులు ఇస్తున్నాయని పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, కేటీఆర్ తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వ భూములను కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లనివ్వబోమని మంత్రి స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ నేతల భూభాగోతాలు కోకొల్లలు: మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనే లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన ప్రతిభ, పారిశ్రామిక సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం రాష్ట్రానికి పుష్కలంగా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అలాగే ఆర్థిక వృద్ధి కేవలం స్థూల ఆర్థిక గణాంకాలు, తలసరి ఆదాయ పెరుగుదలకే పరిమితం కాకుండా సామాన్య ప్రజల జీవన ప్రమాణాల్లో స్పష్టమైన మార్పును తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ.) స్వర్ణోత్సవాల సందర్భంగా తుంగభద్ర బ్లాక్, శ్రవణ్ కుమార్ హాల్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఆర్థిక వృద్ధి, సుస్థిర అభివృద్ధి , ప్రజా విధానాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ. ప్రచురించే సమృద్ధి జర్నల్ ప్రత్యేక సంచికను ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

ఆర్థిక వృద్ధి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి

తెలంగాణలో ఐటీ, లైఫ్ సైన్సెస్, కీలక సేవారంగాల్లో హైదరాబాద్ సాధిస్తున్న పురోగతిని ప్రస్తావిస్తూ, రాష్ట్రానికి ఉన్న పారిశ్రామిక, సాంకేతిక సామర్థ్యాలను సమర్థంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అయితే వాస్తవ అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక సూచీలు పెరగడం మాత్రమే కాదని, యువతకు భద్రమైన ఉపాధి అవకాశాలు, ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు, వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా కల్పించడం ద్వారా అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాలని అన్నారు.

హైదరాబాద్‌లో కేంద్రీకృతమవుతున్న ఆర్థిక ప్రగతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. ఫ్లైట్ కారిడార్లు, ప్రత్యక్ష మార్కెట్ అనుసంధానాలు, జిల్లాల వారీగా పారిశ్రామిక అవకాశాల కల్పన ద్వారా పట్టణ, పల్లె ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలను అనుసంధానించాలని సూచించారు. యువత వ్యవసాయ సంక్షోభం కారణంగా కాకుండా మెరుగైన అవకాశాలు, ఉన్నత ఆశయాల కోసం తమ ప్రాంతాలను విడిచి వెళ్లే పరిస్థితులు కల్పించడమే సమతుల్య అభివృద్ధి లక్ష్యమని పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే సుస్థిర అభివృద్ధి

సుస్థిర అభివృద్ధి ఆవశ్యకతను వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణను విస్మరించి చేపట్టే అనాలోచిత పట్టణ విస్తరణ భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని ఉప ముఖ్యమంత్రి హెచ్చరించారు. చెరువులు, సహజ నీటి వనరులు కనుమరుగయ్యేలా చేసే అశాస్త్రీయ అభివృద్ధి కారణంగా భవిష్యత్తులో వరద నివారణ, సహాయక చర్యల కోసం ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని, ప్రస్తుత నిర్ణయాల భారాన్ని రాబోయే తరాలపై మోపకూడదని అన్నారు. మూసీ నది పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి కీలక పట్టణాభివృద్ధి కార్యక్రమాలు పర్యావరణ సమతుల్యత, ప్రజారోగ్య పరిరక్షణ,

బోట్లు కొట్టుకుపోయి తీవ్రంగా నష్టపోయాం.. చంద్రబాబుకు మొరపెట్టుకున్న మత్స్యకారులు

మొదటిపేజీ తరువాయి

మొగల్తూరు: పశ్చిమగోదావరి జిల్లాలోని అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ట్రఱఅఎతీఱఎఱఅబ) పర్యటించారు. మొగల్తూరు మండలం మెట్రేవు పునరావాస కేంద్రంలో బాధితులను పరామర్శించారు. పునరావాస కేంద్రంలో భోజన వసతులు, సౌకర్యాలపై సీఎం ఆరా తీశారు. తుపాను దృష్ట్యా అధికారులు ముందే అప్రమత్తం చేశారని, పునరావాస కేంద్రానికి సురక్షితంగా తరలించారని గ్రామస్థులు తెలిపారు. తుపాను అనంతరం నష్టాలు ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. కూలిన చెట్లను తొలగిస్తూ విద్యుత్ స్తంభాలు పునరద్ధరిస్తున్నామన్నారు. రేపు సాయంత్రం లేదా ఎల్లుండికల్లా స్తంభాలు ఏర్పాటు చేస్తామన్నారు. పునరుద్ధరణ పనుల్లో వేలాది మంది సిబ్బంది ఉన్నారని సీఎం తెలిపారు. తుపాను ధాటికి బోట్లు కొట్టుకుపోయాయని, తాము తీవ్రంగా నష్టపోయామని మత్స్యకారులు తెలిపారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు.

దేశం సంక్షోభంలో ఉంటే.. వారు సంతోషిస్తారు: విపక్షాలపై మోదీ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయంగా సంక్షోభం నెలకొన్న సమయంలో దేశంలో విపక్షాలు వదంతులు వ్యాప్తి చేస్తున్నాయని ప్రధాని నరేంద్రమోదీ (గ్రావీ వీశీఎఱ) ధ్వజమెత్తారు. ప్రజల్లో భయాందోళన సృష్టించేందుకు వారు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గుజరాత్‌లోని బనస్కాంతలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. పీఎం కిసాన్ 24వ విడత నిధులను విడుదల చేసిన సందర్భంగా ప్రతిపక్ష పార్టీల చర్యలను ఖండించారు.

"దేశంలో ప్రజలంతా భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటే.. కొన్ని రాజకీయ వర్గాలు దేశ ప్రగతి పట్ల అసంతృప్తిగా ఉన్నాయి. దేశం ఇబ్బందుల్లో పడాలని వారు కోరుకుంటున్నారు. గల్ఫ్ ఉద్రిక్తతల (×ఱఅ ఔఱతీ) కారణంగా అనిశ్చిత పరిస్థితులుంటే.. ఎరువులు, గ్యాస్ కొరత గురించి వదంతులు వ్యాప్తిచేస్తున్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించి.. మోదీని దెబ్బతీయాలన్నది వారి ప్లాన్. దేశం కష్టాల్లో ఉండాలని కోరుకునే వీరు.. సంక్షోభ సమయాల్లో సంతోషిస్తారు" అని విపక్షాలపై మోదీ (గ్రావీ వీశీఎఱ) మండిపడ్డారు. రైతులకు అండగా ఉంటామని గతంలో ఇచ్చిన హామీకి తగ్గట్టే తమ ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయని ప్రధాని ఈ సందర్భంగా చెప్పారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినా ఆ భారాన్ని రైతులపై పడనివ్వడం లేదని గుర్తు చేశారు.

పీఎం కిసాన్ నిధుల జమ..

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 24వ విడతలో సుమారు రూ.19వేల కోట్లను ప్రధాని మోదీ నేడు విడుదల చేశారు . ఆ నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. దీని కింద దేశవ్యాప్తంగా 9.34 కోట్లమంది రైతులు లబ్ధిపొందారు.

సేవా లోపానికి రెడ్‌బస్, కేవీఆర్ ట్రావెల్స్‌కు జరిమానా

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: ప్రయాణికురాలికి సరైన సేవలు అందించడంలో విఫలమవడంతో పాటు మనోవేదనకు గురి చేసినందుకు రెడ్‌బస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కే

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 31, 2026

తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా , బీసీ సంక్షేమ శాఖ

హైదరాబాద్ అక్టోబర్ 30 జన తెలంగాణ

తెలంగాణ ప్రభుత్వ న్యాయ పోరాటం వేలాది కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతం కాకుండా కోర్టులో విజయడం సాధించడం పట్ల ప్రజలకు శుభాకాంక్షలు అన్నారు
ఢిల్లీ లో జరిగే ప్రదర్శనలో అన్ని జిల్లాల అధ్యక్షులు , మండల అధ్యక్షులు , మార్కెట్ చైర్మన్ లు ,లైబ్రరీ చైర్మన్ లు ముఖ్య నాయకులు బయలుదేరారనీ తెలిపారు
తెలంగాణ నుండి ఢిల్లీలో జరిగే నిరసన లో పాల్గొంటారు..
ఓట్ చోర్ గద్దె చోర్ నినాదనంతో రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కార్యక్రమం నడుస్తుందన్నారు
అమిత్ షా హైదరాబాద్ కి 2 వ తేదీ వస్తున్నారు స్వేచ్ఛగా వచ్చి పోవచ్చు.. అని
అమిత్ షా గారికి సూటిగా అడుగుతున్న.. తెలంగాణ బిజెపి నాయకులు ఆయన దృష్టికి తీసుకోవాలనీ
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల తెలంగాణ అమరవీరుల పట్ల అవమానకరంగా మాట్లాడిన మీరు ఇక్కడికి వచ్చే అర్హత ఉందా.. అని
తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు
ఒక ఓటు రెండు రాష్ట్రాలు అని మీరే కాద దేశంలో రెండు రాష్ట్రాలు ఏర్పాటు చేసి తెలంగాణ ను ఏర్పాటు చేయనిదన్నారు
ఢిల్లీలోనే కాదు హైదరాబాద్ లో కూడా దీపావళి ఉంది.. దీపావళి వ్యాపారాలు మొహంజహి మార్కెట్ పెద్ద బిజినెస్ అనీ కిలోమీటర్ ర్యాలీ కొరకు ఎందుకు అంత ఆర్భాటం.. హంగూ ఆర్భాటాలు ఎందుకన్నారు
అమిత్ షా తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలనీ



కేంద్ర హోంశాఖ మంత్రి స్వయంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని యాత్ర చేపడుతున్నారు అంటే కాంగ్రెస్ పార్టీ విజయం. అని
ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వ వైఫల్యం కాదా.. దేశం మొత్తం ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి..అధికారంలో ఉన్నది మీరే కదా..
అప్ కి బార్ చార్ సౌ లక్ష్యం నెరవేరకపోవడం తో దొడ్డి దారిన గెలుస్తున్నారనీ
అమిత్ షా గారికి లేఖ రాస్తున్న తెలంగాణ లోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు కలుస్తారనీ
ఆనాడు మీరు ప్రకటించినట్టు గా జన గణన లో బీసీ కుల గణన చేపట్టాలి.. బర్లు, గోర్ల కు లెక్కులు ఉన్నాయి.. బలహీన వర్గాలు ఎన్ని ఉన్నాయి అని లెక్కలు వద్దా..
ఎంపీ లక్ష్మణ్ ఆల్ ఇండియా బీసీ మోర్చా అధ్యక్షులు ,బండి సంజయ్,ఈటెల రాజేందర్ దీనిపై మాట్లాడాల డిమాండ్ చేశారు
దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ తో పాటు ఓబీసీ జనాభా ఎంత అని తెలియాల్సి ఉంది.
ఇన్ని సంవత్సరాలు గా దేశంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్ర సంస్థలను డిస్ట్రబ్ చేయలేదనీ వెల్లడించారు
ప్రశ్నపత్రాల లీకేజీ ,ఓటు చోరీ , ఆర్థిక అవకతవకలు ఇన్ని జరుగుతున్నాయని
ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్,మణిపూర్ లో హోంశాఖ మంత్రి అక్కడ పర్యటించాలి.. చైనా ఆక్రమణలు,మణిపూర్ లో మహిళలపై దాడులు ,విదేశీ శక్తుల కుట్రలు హోంమంత్రి గా అక్కడ పర్యటించాలనీ తెలిపారు
ప్రశాంతంగా ఉన్న తెలంగాణ లో కాదు..
ఒక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ నిరసనలు చేస్తుంటే అదే హోంమంత్రి ప్రజాస్వామ్యం కాపాడాలని నిరసనలు చేస్తున్నారనీ
ప్రభుత్వం ఇష్టంలేకపోతే ప్రజలకు మార్చుకునే అవకాశం ఉంటుంది .కానీ అలా మార్చుకోకుండా ఓట్లు తొలగిస్తున్నారనీ మండిపడ్డారు
నిన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అడ్డా లో ఓడిపోయారు..మీ బీజేపీ అధ్యక్షుడు పోటీ చేసిన బీహార్ లో ఓడిపోయారు..
రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో నిరసనలు తెలుపుతున్న..
ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని దేశ హోంమంత్రి నిరసనలపై కాంగ్రెస్ పార్టీ ఓడిన గెలిచిన డెమోక్రటిక్ గా వ్యవహరించింది.. ఎక్కడ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కూని చేయలేదనీ
ఆర్ ఎస్ ఎస్ అడ్డా నాగపూర్ లో మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లో బీజేపీ ఓడిపోయింది..దీనికి ఏం సమాధానం చెప్తారనీ అన్నారు

సింగరేణి కార్మికులకు మరో శుభవార్త

నవంబర్ 5వ తేదీన సింగరేణి ఉద్యోగులకు దీపావళి బోనస్ చెల్లింపు
దీపావళి శుభాకాంక్షలతో వెల్లడించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి
భట్టి విక్రమార్క
ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1,10,250 దీపావళి బోనస్ గా చెల్లింపు
దీపావళి బోనస్ గా దాదాపు రూ.419 కోట్లు చెల్లింపు
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి ఆదేశంపై బోనస్ చెల్లింపునకు యాజమాన్యం చర్యలు
దాదాపు 38 వేల మంది కార్మికులకు అందనున్న బోనస్

హైదరాబాద్ అక్టోబరు 30, జన తెలంగాణ

ఇటీవలనే లాభాల వాటా బోనస్ (దసరా బోనస్) ను అందుకున్న సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపి కబురుగా నవంబర్ 5వ తేదీన దీపావళి బోనస్ ను చెల్లించనున్నట్లు ప్రకటించింది.
ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సింగరేణి ఉద్యోగులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ బోనస్ (దీపావళి బోనస్) ను నవంబర్ 5వ తేదీన చెల్లించాల్సిందిగా సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. దీపావళి బోనస్ గా రూ.419 కోట్లను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ.1,10,250 చొప్పున దీపావళి బోనస్ చెల్లించడం జరుగుతుందని వివరించారు. రాష్ట్రానికి వెలుగులు



పంచుతున్న సింగరేణి సంస్థ అభివృద్ధి విస్తరణకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. లాభాల వాటా కింద ఈ నెలలో దాదాపు 600 కోట్ల రూపాయలు చెల్లించగా.. తాజాగా రూ.419 కోట్ల దీపావళి బోనస్ చెల్లించబోతున్నట్లు తెలిపారు. బొగ్గు రంగంలో పోటీని అధిగమించేందుకు బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు.
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాలపై సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సంబంధిత పర్సనల్ ఫైనాన్సు అధికారులతో మాట్లాడి నవంబర్ 5వ తేదీన దీపావళి బోనస్ ను కార్మికుల బ్యాంకు ఖాతాల్లో చెల్లింపునకు తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
ఎన్ సీ డబ్ల్యు ఏ ఉద్యోగులకు వర్తింపు....
దీపావళి బోనస్ కింద సగటున ఒక్కొక్క కార్మికుడికి ఈ సారి 1,10,250 రూపాయలు
అందనున్నాయి. ఈ బోనస్ కేవలం ఎన్.సీ.డబ్ల్యూ.ఎ (చీజఔూ) ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఇది అధికారులకు వర్తించదు. గత ఆర్థిక సంవత్సరంలో భూగర్భ గనుల విభాగంలో 190 పని దినాలు, ఓపెన్ కాస్ట్ మరియు సర్ఫేస్ విభాగాల్లో 240 పని దినాలు పూర్తి చేసిన కార్మికులకు పూర్తిస్థాయిలో బోనస్ అందుతుంది అంతకంటే తక్కువ పని దినాల హాజరు కలవారికి వారు పని చేసిన కాలానికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను లెక్క కట్టి చెల్లించనున్నారు. అయితే ఈ బోనస్ పొందడానికి కనీస అర్హతగా గత ఆర్థిక సంవత్సరంలో ఏ కార్మికుడైనా కనీసం 30 రోజులు పని చేసి ఉండాలని నిర్ణయించారు. మొత్తం మీద చూస్తే సుమారు 38,000 మంది ఉద్యోగులకు ఈ బోనస్ వర్తించనుంది.
నెల రోజుల వ్యవధిలోనే దసరా మరియు దీపావళి బోనస్ ల రూపంలో సగటున దాదాపు 2,65,000 రూపాయలను కార్మికులు అందుకోబోతున్నారు. సింగరేణి యాజమాన్యం ఈ రెండు బోనస్ లతో సుమారు రూ.1,020 కోట్ల రూపాయలను కార్మికులకు చెల్లించింది. ఈ నేపథ్యంలో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సింగరేణి ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మికులు
బోనస్ ల సొమ్మును తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని, అవకాశం ఉంటే పొదుపు చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ పండుగల స్ఫూర్తితో ఉత్సాహంగా పనిచేయాలని గనుల వారీగా, శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని కోరారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాదు అక్టోబర్ 30 జన తెలంగాణ

రైతాంగానికి అండగా ఉండేందుకు కేసీఆర్ నాయకత్వంలో మీడియా సమావేశం. అనీ పేర్కొన్నారు
రేవంత్ రెడ్డిని సూటిగా అడుగుతున్న
కేటీఆర్ నాయకత్వంలో జూన్ 09 బిఆర్ఎస్ శాసన సభ్యులం మేడిగడ్డ వెళ్ళాం. అని
నీళ్లను ఎత్తకుండా రేవంత్ రెడ్డి ఓవర్ కాన్ఫిడెన్స్ తో రైతులను ఇబ్బంది పెట్టాడనీ ఆగ్రహం వ్యక్తం చేశారు
వెయ్యి ఎవీజ ల నీళ్లను గోదావరిలో వదిలి పెట్టారు.
ఎల్ నినో ప్రభావం కాదు , కాంగ్రెస్ నినో ప్రభావం.
ఇది కాలం తెచ్చిన కరవు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరవు. అని తెలిపారు
మేడిగడ్డ వద్ద ఇప్పటికీ 25 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి.
మేడిగడ్డ వద్ద నీళ్లను వాడుకోకుండా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందనీ
క్రాఫ్ హాలిడే డిక్లేర్ చెయ్యడానికి రేవంత్ రెడ్డి ఎవరు...?
తెలంగాణ ఏమైనా రేవంత్ రెడ్డి జాగీరా....?
కేసీఆర్ ఉన్నప్పుడు ఏనాడు కరువు లేదన్నారు
కేసీఆర్ దిగిపోగానే కరువుతో తెలంగాణ అల్లాడిపోతోందనీ
తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తొందరలోనే హాలిడే ఇవ్వబోతున్నారు.
వేలాది రూపాయలతో ట్యాంకర్లు తెచ్చుకునే పరిస్థితి వచ్చిందన్నారు
హైదరాబాద్ లో కారు కడిగినందుకు ఫైన్ వేసిన రేవంత్ రెడ్డికి
నీళ్ళు ఎత్తనందుకు రేవంత్ రెడ్డికి ఎంత ఫైన్ వెయ్యాలో ప్రజలే నిర్ణయం తీసుకోవాలి.
నిజం గడప దాటక ముందే అబద్దం ఊరంతా తిరిగి వచ్చినట్లు. ఉందని
కాళేశ్వరం ప్రాజెక్టు పై రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పాడనీ
నిజం ఏంటో తెలంగాణ ప్రజలకు అర్థం అయిందనీ
తొందరలోనే రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు ఇంటికి పంపుతారు.
ఎండిపోయిన ప్రతి ఎకరాకు 50 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్.చేశారు
కాంగ్రెస్ తెచ్చిన కరవుతో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయనీ



రేవంత్ రెడ్డి అవినీతి చేసి పందికొక్కు తిన్నట్లు తింటున్నాడనీ
50 లక్షల రూపాయలతో అడ్డంగా దొరికిన దొంగతో రాహుల్ గాంధీ ధర్నా చేస్తున్నాడు.
రాహుల్ గాంధీ చేసే పిచ్చి పనుల వలనే మోడీ రాజ్యం వెళు తున్నాడనీ అన్నారు
రైతు బంధు ఇవ్వమని ఏ రైతు చెప్పలేదనీ
రైతుల గురించి కేసీఆర్ కు తెలుసు కాబట్టే రైతు బంధు ఇచ్చాడనీ
దిమాకు లేని రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మేడిగడ్డ వద్ద నీళ్లను ఎత్తి రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్. చేశారు
సీనియర్ మంత్రులతో మీడియా సమావేశం పెట్టలేని పరిస్థితి రేవంత్ రెడ్డిది.
రేవంత్ రెడ్డి హౌలా గాడులా ఉన్నాడని కాంగ్రెస్ నేతలే అంటున్నారన్నారు
ఎమ్మెల్యే డాక్టర్ కె సంజయ్

రేవంత్ రెడ్డి ఎంజాయ్ మెంట్ కోసం అని
గొంతు తడిపేందుకు నీళ్ళు లేవుగాని గ్లోబల్ సమ్మిట్ పెడతాం అంటున్నారన్నారు
తెలంగాణ రాకముందు 7 వేల మెగావాట్ల కరెంట్. అని
కేసీఆర్ వచ్చిన తర్వాత
20 వేల మెగావాట్ల వరకు తెచ్చారు.
తెచ్చిన 20 వేల మెగావాట్ల కరెంట్ ఈ ప్రభుత్వం ఇవ్వలేక పోతుందనీ
ఈ ప్రభుత్వంలో పరిశ్రమలకు కరెంట్ లేదు.
కరెంట్ ఇవ్వలేనప్పుడు గ్లోబల్ సమ్మిట్ ఎందుకు....?
పెట్టాల్సింది గ్లోబల్ సమ్మిట్ కాదు.... నీళ్ల సమ్మిట్ పెట్టండి
నీళ్లు ఎలా ఎత్తిపొయొచ్చో చెబుతాం అని
కేటీఆర్ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చారు.
మన రాష్ట్రం నుంచి పరిశ్రమలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పోతున్నాయనీ ఆరోపించారు
కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశాన్ని శాసించింది.
ఇపుడు ఢిల్లీ లో యాచిస్తున్నారనీ
అన్ని రంగాలను దెబ్బతీసిన తర్వాత 3 ట్రిలియన్ ఎకనామి ఎలా సాధ్యం....?
రేవంత్ రెడ్డి జోకర్ లా మాట్లాడుతున్నారన్నారు
రెండు జాతీయ పార్టీలు తెలంగాణ రాష్ట్రాన్ని మోసం చేస్తున్నారు.
వ్యాపారాలు లేవని అనేకమంది బాధపడుతున్నారనీ
నీళ్ళు లేక రైతులు గోస పడుతున్నారు.
మోడీని పెద్దన్న అని చెప్పే రేవంత్ రెడ్డి, ఎందుకు పరిశ్రమలు తేలేక పోతున్నాడనీ మండిపడ్డారు
జుట్టు , బొచ్చు గురించి కేంద్రంలో ఉండే ఎంపీలు మాట్లాడుతున్నారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్ల కావొస్తోంది.
హైదరాబాద్ లో ఒక్కటంటే ఒక్కటి ఫ్లైఓవర్ కట్టలేదనీ ఆరోపించారు
కేసీఆర్ పాలనలో 30 ఫ్లైఓవర్ నిర్మించారు.
అధికార పార్టీని ప్రశ్నిస్తే..... వాళ్ళే ధర్నా చేస్తున్నారనీ ధ్వజమెత్తారు
అధికారంలో ఉన్నవారు ధర్నా చేయడం ఏంటో...?
బిఆర్ఎస్ నేతలు ధర్నా చేస్తాం అంటే హౌస్ అరెస్ట్ లు చేయడం.
హౌస్ అరెస్ట్ లు చేసి చేసి ఈ ప్రభుత్వం అలసిపోతుందన్నారు
ప్రజలకు నీళ్లు ఇవ్వలేమని రేవంత్ రెడ్డి అంటున్నాడు.
ప్రజలకు మంచినీళ్ళు ఇవ్వలేని రేవంత్ రెడ్డి.
గ్లోబల్ సమ్మిట్ కు వచ్చే వారికి నీళ్ళు ఎలా ఇస్తాడనీ
కైటెక్స్ పరిశ్రమ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళిపోయింది.
మంత్రులు మాట్లాడుతుంటే జోకర్లు మాట్లాడుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు.
అందుకే మంత్రి శ్రీధర్ బాబు లాంటి తెలివైన వారు మాట్లాడితే బావుంటుందన్నారు
(ప్రెస్ మీట్ లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమళ్ల రాకేష్ కుమార్ పాల్గొన్నారు)

బోస్ స్పెషాలిటీ కాపీ షాపును ప్రారంభించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



హైదరాబాద్ అక్టోబర్ 30 జన తెలంగాణ

ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ణూూజు ూజూవఎఱుశ్రీఱ్ఎ జశీటటవవ షాపును మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారితో కలిసి శుక్రవారం రోజున ప్రారంభించిన ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి (వీ+=) గ
ఈ కార్యక్రమంలో కొత్త ప్రభాకర్ రెడ్డి, ఒంటేరు ప్రతాప్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, విప్లవ్ కుమార్, రామచందర్, నరసింహ ముదిరాజ్, రావుల విజయ్ మూర్తుజ, యూసుఫ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

3.50 లక్షల గంజాయి పట్టివేత..



6.2 కేజీల గంజాయి స్వాధీనం.
రూ. 10 వేల నగదు తో పాటు ఎలక్ట్రికల్ బైక్ స్వాదినం.
ఇద్దరి అరెస్ట్..

హైదరాబాద్ అక్టోబర్ 30 జన తెలంగాణ

ఒరిస్సా నుంచి గంజాయిని దిగుమతి చేసుకొని దూల్పేట్ లో గంజాయిని అమ్మడానికి సురేష్ సింగ్ అలియాస్ టింకు సింగ్, ప్రమోద్ మోరే ఎలక్ట్రికల్ స్కూటీపై గంజాయిని తీసుకొస్తున్న క్రమంలో దూల్పేట్ ఎక్సైజ్ సీఐ ప్రవీణ్ కుమార్ ఇతరులు కలిసి పట్టుకున్నారు. నిందితుల వద్ద 6.2 కేజీల గంజాయిని రూపాయలు 10000 నగదును మూడు మొబైల్ లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయిని దూల్పేట్ లోని శివాలయం టెంపుల్ జియాగూడ ప్రాంతంలో పట్టుకున్నారు. గంజాయి పట్టుకున్న టీం లో సీఐ ప్రవీణ్ కుమార్ తో పాటు విప్లవ రెడ్డి వెంకన్నలతోపాటు కానిస్టేబుల్ జనార్ధన్, రవి, కృష్ణ ప్రసాద్, సూర్య,నాగరాజు, బీరప్ప, హేమాలు ఉన్నారు

2.50 లక్షల గంజాయి పట్టివేత..

4.1 కేజీల గంజాయి స్వాధీనం.



హైదరాబాద్ అక్టోబర్ 30 జ న తెలంగాణ

నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన వైద్య ప్రవీణ్ (25) అనే వ్యక్తి ఇతర ప్రాంతాల నుంచి బైక్ పై వెళ్లి 4.1 కేజీల గంజాయిని తీసుకు వస్తుండగా పెద్ద శంకరంపేట్ వద్ద ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీము పట్టుకున్నారు. 4.1 కేజీల గంజాయి తో పాటు బైక్ ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అరెస్ట్ చేసి నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు అసిస్టెంట్ కమిషనర్ డి గాయత్రి తెలిపారు.

టీజీఎస్ఆర్టీసీ నర్సింగ్ కళాశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి బి.యస్సీ (నర్సింగ్) ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం.

హైదరాబాద్ అక్టోబర్ 30 జన తెలంగాణ

హైదరాబాద్ తార్నాక లోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సింగ్ కళాశాల లో 2026-2027 విద్యా సంవత్సరమునకు గాను బి.యస్సీ (నర్సింగ్) కోర్సులో ప్రవేశము కొరకు మేనేజ్‌మెంట్ కోటా కింద దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఈ కళాశాల కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యములో నడిచే ప్రైవేట్ నర్సింగ్ కళాశాల. ఈ నర్సింగ్ కళాశాల తార్నాకలోని 200 పడకల టీజీఎస్ఆర్టీసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌తో అనుబంధంగా నడుపబడుతున్నది. విద్యార్థులకు అపారమైన క్లినికల్ అనుభవం మరియు ప్రాక్టికల్స్ నేర్చుకొనుటకు పూర్తి స్థాయి వసతులతో ఈ కళాశాల నడుపబడుతున్నది...
మొత్తం బి.యస్సీ (నర్సింగ్) సీట్లు: 100
కన్వీనర్ కోటా: 60 సీట్లు
మేనేజ్‌మెంట్ కోటా: 40 సీట్లు
ప్రవేశానికి నిబంధనలు:
అభ్యర్థులు ఇంటర్మీడియట్ (10ం2) లో ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు బయాలజీ సబ్జెక్టులలో తప్పనిసరిగా కనీసం 45% మార్కులతో ఉత్తీర్ణులై ఉండవలెను. ఇంగ్లీష్ కంపల్సరీ సబ్జెక్టుగా కలిగి యుండవలెను. ఇంటర్మీడియట్ వొకేషనల్ (వృత్తి విద్య) చదివిన వారు బయాలజికల్ మరియు ఫిజికల్ సైన్స్ సబ్జెక్టులలో నిర్దేశించిన బ్రిడ్జి కోర్సు పూర్తి చేసి యుండవలెను. ప్రవేశ నిబంధనల ప్రకారము అభ్యర్థులు నీట్ / టీజీ ఈసెట్ పరీక్షకు హాజరై ఉండవలెను.
టీజీఎస్ఆర్టీసీ నర్సింగ్ కళాశాలలో కల్పించబడిన సదుపాయములు:
అనుభవజ్ఞులు మరియు క్వాలిఫైడ్ ఫ్యాకల్టీ, అత్యధునిక పరికరాలతో స్థాపించబడిన ల్యాబొరేటరీలు మరియు క్లినికల్ సదుపాయములు, కళాశాల ఆవరణలోని 200 పడకల టీజీఎస్ఆర్టీసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రత్యక్ష పర్యవేక్షణలో క్లినికల్ శిక్షణ సదుపాయము, అనుభవజ్ఞులచే శిక్షణ మరియు ప్రాక్టికల్ , మరియు నర్సింగ్ వృత్తిలో సరైన గైడెన్స్

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 31, 2026

మినీ ట్యాంక్ బండ్‌గా ఫాక్స్ సాగర్

ఏడాదిలో పనులు పూర్తి చేస్తామన్న హైడ్రా కమిషనర్
129 ఏళ్ల చరిత్రకు మళ్లీ జీవం పోసే పనిలో హైడ్రా
త్వరలో సీఎం చేతుల మీదుగా పనులు ప్రారంబం
ఆక్రమణలు తొలగించి పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్, అక్టోబర్ 30: జన తెలంగాణ

లేక్ సిటీగా పేరుగాంచిన హైదరాబాద్‌లో మరో చారిత్రక చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు హైడ్రా రంగంలోకి దిగింది. జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్ చెరువును మినిట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని హైడ్రా అడుగులు వేస్తోంది. 129 ఏళ్ల చరిత్ర ఉన్నఈ చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ చెరువు పునరుద్ధరణ పనులు ప్రారంభించ నున్న నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం ఫాక్స్ సాగర్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హైడ్రా అదనపు కమిషనర్ డి. ఆనంద్‌కుమార్, ఏసీపీ పి. తిరుమల్ కమిషనర్ వెంట ఉన్నారు. చెరువు ప్రస్తుత పరిస్థితిని క్షేత్ర స్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ (అసఫ్ జా ఎ×) హయాంలో 1897లో నిర్మించిన చారిత్రక ఫాక్స్ సాగర్ చెరువు ఉత్తర హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు వ్యవసాయానికి ప్రధాన ఆధారంగా నిలిచేదని ఇంతటి ప్రాధాన్యం ఉన్న ఈ చెరువు కాలుష్య జలాలతో నిండిపోవడమే కాకుండా.. కబ్జాలకు గురైందని హైడ్రా కమిషనర్ చెప్పారు. దాదాపు 490 ఎకరాల ఈ చెరువు పరిధి ఉండగా.. 150 ఎకరాల మేర ఆక్రమణలకు గురైనట్టు తెలుస్తోందని.. కబ్జాలను తొలగిస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్న సమయంలో ఈ నీటిని వినియోగించుకోలేని దుస్థితిలోకి చెరువు నెట్టబడిందని.. మళ్లీ



జీవకళ తీసుకురావడమే హైడ్రా లక్ష్యమని ఈ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మినీ ట్యాంక్‌బండ్.. ప్రభుత్వ లక్ష్యం

జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్ ను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్దేశించారని.. ఏడాదిలో ఈ చెరువు పనులు పూర్తి చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. సుమారు 150 ఎకరాల మేర ఆక్రమణలు జరిగినట్లు అంచనా వేస్తున్నామని.. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతో కలిసి ఆక్రమణలను తొలగించి చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. ఎవరివైనా పట్టా భూములుంటే.. చట్ట ప్రకారం వారికి టీడీఆర్ వస్తుందని తెలిపారు. దాదాపు 47 కిలోమీటర్ల నుంచి ఈ చెరువుకు వరద నీరు వచ్చి చేరేదని.. 2000 సంవత్సరంలో కట్ట కొట్టుకుపోవాల్సినంత వరద వచ్చి చేరిందని అన్నారు. అందుకే ఈ చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే చాలా వరకూ తాగునీటి సమస్యలు కూడా పరిష్కారమౌతాయన్నారు. చెరువు సహజలక్షణాలన్నీ మళ్లీ సమకూరుస్తామని.. ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లను అభివృద్ధి చేస్తామన్నారు. దాదాపు 10 అడుగుల మేర పారిశ్రామిక వ్యర్థాలు, పూడిక చేరిందని.. పూర్తి స్థాయిలో తొలగించి చెరువులో మంచి నీరు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు చెరువులో కలవకుండా.. కాలువలను డైవర్ట్ చేయడంతో పాటు.. వేసవిలో కూడా నీరు పుష్కలంగా ఉండేలా ఎస్‌టీపీ(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లను పెట్టి వాటి ద్వారా నీరు చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలా తొలిదశ పనులను రూ. 75 కోట్లతో చేపడుతున్నట్టు తెలిపారు.

చరిత్ర ఎంతో ఘనం.. పునరుద్ధరణకు హైడ్రా సిద్ధం..

జీడిమెట్లలోని ఫాక్స్ సాగర్ చెరువు చరిత్ర ఎంతో ఘనం.. నాటి నిజాం పాలకుల దూరదృష్టికి, ఇంజినీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిన ఈ చెరువును 1897లో ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ పాలనాకాలంలో నిర్మించారు. అప్పట్లో సికింద్రాబాద్ ప్రాంతంలో అతిపెద్ద నీటి వనరుల్లో ఇది ఒకటిగా ఉండేది. ఒకప్పుడు ఈ చెరువు నుంచి నీటిని పంపింగ్ చేసి పైపుల ద్వారా ప్రజలకు సరఫరా చేసేవారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ వంటి ప్రధాన జలాశయాలు నిర్మించకముందే ఫాక్స్ సాగర్ నగర నీటి అవసరాలకు సేవలందించడం విశేషం. ఈ చెరువు కట్టపై నిర్మించిన పురాతన రాతి పంప్‌హౌస్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. దానిపై 'ఖీశీఇ ఝుస్ఝుతీ 1897' అని చెక్కి ఉండటం ఆనాటి చరిత్రకు ప్రత్యక్ష ఆధారంగా ఉంది. ఫాక్స్ సాగర్ కేవలం నీటి నిల్వ కేంద్రం మాత్రమే కాదు. జీవవైవిధ్యానికి కూడా ముఖ్యమైన ప్రాంతం. బుల్బుల్, కింగ్‌ఫిషర్, కొంగలు, వీవర్ పక్షులు, ఇతర స్థానిక, వలస పక్షులకు ఈ చెరువు ఆవాసంగా నిలుస్తోంది. చెరువులో చేపల వేట ద్వారా స్థానిక మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తోంది. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను పెంపొందించడం, పరిసర ప్రాంతాల పర్యావరణ సమతుల్యతను కాపాడటంలోనూ ఈ జలాశయం కీలక పాత్ర పోషిస్తోంది.ఇంతటి ప్రాధాన్యతతో పాటు చారిత్రక నేపథ్యం ఉన్న ఈ చెరువును పునరుద్ధరించి.. భావితరాలకు భద్రంగా అందించాలని హైడ్రా నిర్ణయించింది.

అవినీతికి తావులేకుండా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ, వారితో
స్నేహపూర్వకంగా వ్యవహరించాలి:
సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్, అక్టోబర్ 30: జన తెలంగాణ

టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ గారి అధ్యక్షతన విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, కమర్షియల్ ఉ ఐటీ) వి. శివాజీ, డైరెక్టర్ (హెచ్ఆర్ ఉ ఫైనాన్స్) కృష్ణారెడ్డి, డైరెక్టర్ (కమర్షియల్) సీహెచ్. చక్రపాణి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పి. నారాయణ, విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎం.జి. గోపాల్, ఐఏఎస్ (రిటైర్డ్) తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్‌పై అవగాహన కార్యక్రమం

విజిలెన్స్ కమిటీ సమావేశంలో భాగంగా ఉద్యోగులకు విజిలెన్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ అవినీతికి దూరంగా ఉంటూ నిజాయితీ, నిబద్ధత, నైతిక విలువలతో విధులు నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే ఉద్యోగులు విజిలెన్స్ విచారణ, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు, సస్పెన్షన్, ఉద్యోగం నుంచి తొలగింపు వంటి పరిణామాలను ఎదుర్కోవాల్సి రావచ్చని, అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదైతే క్రిమినల్ విచారణ, న్యాయస్థానంలో శిక్షలు,



జరిమానాలు వంటి తీవ్ర పరిణామాలు కూడా ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు.

అవినీతి కారణంగా ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలు, పిల్లలు కూడా సామాజికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ ప్రతిష్ఠను కాపాడాలని పిలుపునిచ్చారు. వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ, వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు.

హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో ఎ+ఝాణజూ అప్రమత్తం

హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో నగర పరిధిలోని మూడు సర్కిళ్లలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు సీఎండీ తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, జు=ు వాహనాలు, ట్రీ కటింగ్ యంత్రాలు, ఇతర అత్యవసర పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు, సరఫరా అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ తీగలు తెగిపడినా, చెట్లు లేదా కొమ్మలు విద్యుత్ లైన్లపై పడినా వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ తీగలు, స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, తెగిపడిన తీగలను లేదా విద్యుత్ లైన్లపై పడిన చెట్ల కొమ్మలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు. వాటికి దూరంగా ఉంటూ వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

విద్యుత్ ఫిర్యాదులకు 24 గంటల సేవలు

విద్యుత్ అంతరాయాలపై వినియోగదారులు 24 గంటలూ అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1912, వాట్సాప్ నంబర్ 8712441912, ఎ+ఝాణజూ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని సంస్థ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ఫ్యూజ్ ఆఫ్ కాల్ సిబ్బంది లేదా సంబంధిత ఏఈ, ఏడీఈ, డీఈ, ఎస్ఈ, సీఈ అధికారులకు సమాచారం అందించాలని కోరింది.

ఈ సమావేశంలో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిళ్ల చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

బియ్యం ధరల దోపిడీపై ఉక్కుపాదం

అక్రమ నిల్వలు, బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు
బీపీటీ బియ్యం కిలో రూ.66కు మించకుండా నియంత్రణ చర్యలు
ఐదు శాఖల సమన్వయంతో ముమ్మర దాడులు.. ఇప్పటికే 12 కేసులు
ధరలు స్థిరపడే వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనున్న తనిఖీలు
సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయి.. ప్రజలు ఆందోళన చెందొద్దు
-మిల్లర్లు, వ్యాపారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబరు 30: జన తెలంగాణ

బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, బ్లాక్‌మార్కెట్‌కు తరలించినా, అధిక ధరలకు విక్రయించి ప్రజలపై భారం మోపినా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

వినియోగదారుల అవసరాలను ఆసరాగా చేసుకుని అడ్డగోలుగా లాభాలు సంపాదించాలనుకునే వారిని ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. పెరుగుతున్న బియ్యం ధరలను అదుపులోకి తీసుకొచ్చి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేసినట్లు తెలిపారు.

బియ్యం ధరల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బేగంపేట కుందన్ బాగ్ లోని తన క్యాంపు కార్యాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో శుక్రవారం సమీక్షించారు.

టోకు, చిల్లర వ్యాపారులు, రైస్‌మిల్లర్లతో పౌర సరఫరాల శాఖ అధికారులు జరిపిన చర్చల వివరాలను తెలుసుకున్నారు. అక్రమాల నిరోధానికి చేపట్టిన ప్రత్యేక చర్యలు, తనిఖీల పురోగతిని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మంత్రికి వివరించారు. శాఖ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, ఇతర ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు.

సాధారణంగా ప్రజలు ఎక్కువగా వినియోగించే బీపీటీ బియ్యం ధర కిలో రూ.66కు మించకుండా నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

ఆర్ఎన్ఆర్ బియ్యం విషయంలో నాణ్యత, ఉత్పత్తి వ్యయాల్లో



ఉన్న వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకుని ధరపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు.

"వినియోగదారులపై భారం మోపుతూ అధిక లాభాలు సంపాదించడాన్ని ప్రభుత్వం సహించదు. మార్కెట్‌లో ధరలు స్థిరపడే వరకు తనిఖీలు, అక్రమాల నిరోధక చర్యలు కొనసాగుతాయి" అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు తదితర అవకతవకల ఆరోపణలపై ఇప్పటికే బియ్యం వ్యాపారులపై 12 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఐదు శాఖల సమన్వయంతో దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

పౌర సరఫరాలు, పోలీసు, జీఎస్టీ, తూనికలు--కొలతల శాఖలతోపాటు సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు ఈ చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాల్లో టోకు, చిల్లర బియ్యం మార్కెట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు.

బేగంబజార్, నాంపల్లి, మహరాజ్‌గంజ్ సహా ప్రధాన టోకు వ్యాపార కేంద్రాల్లో విస్తృత తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

అక్రమాలను గుర్తించడం, అధిక ధరలను అరికట్టడం, వినియోగదారులకు ఊరట కల్పించడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ చర్యలు కొనసాగుతాయని చెప్పారు.

రాష్ట్రంలో ప్రజల అవసరాలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. కొరత వస్తుందనే ఆందోళనతో అవసరానికి మించి బియ్యం కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్రంలోని మిల్లుల్లోనే బియ్యంగా మార్చి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్నామని వివరించారు.

నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం చేసే వ్యాపారులు, మిల్లర్లతో ప్రభుత్వం చర్చలు కొనసాగిస్తుందని ఉత్తమ్ తెలిపారు. అదే సమయంలో అక్రమ వ్యాపార పద్ధతులతో ప్రజలపై భారం మోపే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

ఢిల్లీ ప్రజాస్వామ్య పరిరక్షణ మహా ర్యాలీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులకు జెండా ఊపి ప్రారంభించిన బండి రమేష్



కూకట్పల్లి అక్టోబర్ 30 జన తెలంగాణ

బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ప్రజల ఓటు హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని నిరసిస్తూ, అగ్రనేత రాహుల్ గాంధీ గారు సాగిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి మద్దతుగా నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మరియు ×చీణ×ూ కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు.

ఈ మహా ర్యాలీలో పాల్గొనేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ గారి ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సుల్లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు.

ఈ సంర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ప్రత్యేక బస్సులకు లిబండి రమేష్ స్వయంగా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సాగనంపారు.

ఈ సందర్భగా బండి రమేష్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం... ఓటు హక్కు రక్షణే సంకల్పం... రాజ్యాంగ పరిరక్షణే మా పోరాటం!

నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటి సరఫరా

ప్రభుత్వ శాఖలు, పార్కులు, గ్రీనరీ అవసరాలకు తొలి ప్రాధాన్యం
అక్టోబర్ 31 నాటికి ఫిల్లింగ్ పాయింట్లు, ట్యాంకర్లు సిద్ధం చేయాలి
అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 30 జన తెలంగాణ

నవంబర్ 1 నుంచి గ్రీన్ వాటర్ ట్యాంకర్ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మూడు రీజియన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు, ఇతర ఉన్నతాధికారులతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ట్యాంకర్ల నమోదు, ఎస్టీపీల వద్ద ఫిల్లింగ్ పాయింట్ల ఏర్పాటు, వినియోగదారుల గుర్తింపు, ప్రభుత్వ శాఖలతో సమన్వయంపై దిశానిర్దేశం చేశారు.

రాబోయే ఎల్‌నినో పరిస్థితులు, భూగర్భ జలాలపై పెరుగుతున్న ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎండీ తెలిపారు. శుద్ధి చేసిన మురుగునీటిని తాగునీటి యేతర పనులకు వినియోగించడం ద్వారా భూగర్భ జలాలను సంరక్షించవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి జలమండలి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.

ప్రభుత్వ శాఖలకు తొలి ప్రాధాన్యం:

తొలి దశలో జీహెచ్ఎంసీ, ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు, హెచ్ఎండీఏ, ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, రహదారుల మధ్యనున్న పచ్చదనం, ల్యాండ్‌స్కేపింగ్ అవసరాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలన్నారు. సచివాలయం, ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ, దుర్గం చెరువు, ఉప్పల్ స్టేడియం, ఐటీ సంస్థలు, హైటెక్ సిటీ తదితర ప్రాంతాల్లో వినియోగదారులను గుర్తించాలని సూచించారు. నిర్మాణ రంగ సంస్థలకు కూడా నాణ్యత ప్రమాణాల మేరకు సరఫరా చేపట్టాలన్నారు.

ట్యాంకర్లు, ఫిల్లింగ్ పాయింట్ల సిద్ధత:

ప్రతి ఎస్టీపీ వద్ద పంపులు, పైపులైన్లు, ఫిల్లింగ్ పాయింట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. 10 వేల, 20 వేల, 30 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకర్లను నమోదు చేసి, గ్రీన్ వాటర్ బ్రాండింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ట్యాంకర్‌పై 'తాగడానికి పనికిరాదు -- తాగేతర అవసరాలకు మాత్రమే' అనే హెచ్చరిక స్పష్టంగా ఉండాలని సూచించారు.

అధికారులకు ప్రత్యేక బాధ్యతలు:

కార్యక్రమ పర్యవేక్షణకు ఎస్టీపీ సీజియం పద్మజను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. ప్రతి ఎస్టీపీకి ప్రత్యేక అధికారి, ఓ అండ్ ఎం సమన్వయ అధికారి, ఫిల్లింగ్ స్టేషన్ ఇన్‌చార్జిని నియమించాలని సూచించారు. నీటి నాణ్యత పరీక్షలు, ట్యాంకర్ల నమోదు, సరఫరా నిర్వహణపై సంబంధిత అధికారులు బాధ్యత వహించాలన్నారు.

యాప్, డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షణ:

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల బుకింగ్ ప్రక్రియను అక్టోబర్ 31 నుంచి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్యాంకర్ల నమోదు, బుకింగ్‌లు, సరఫరా వివరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ డ్యాష్‌బోర్డు ద్వారా పర్యవేక్షించాలన్నారు. ప్రస్తుతం 56 ట్యాంకర్లు, 9 మంది వినియోగదారులు నమోదు చేసుకున్నట్లు అధికారులు వివరించగా, మరుసటి రోజుకల్లా 300 నుంచి 400 ట్యాంకర్ల నమోదుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సాంకేతిక సమస్యలు ఎదురైతే మాన్యువల్ రిజిస్టర్లు నిర్వహించాలన్నారు.

అక్టోబర్ 31న క్షేత్రస్థాయి తనిఖీలు:

అక్టోబర్ 31 ఉదయం అధికారులు తమకు కేటాయించిన ఎస్టీపీల వద్ద హాజరై ఫిల్లింగ్ పాయింట్లు, ట్యాంకర్ల రాకపోకలు, నీటి నాణ్యత, బుకింగ్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ట్రయల్ రన్ నిర్వహించి, మధ్యాహ్నం లోపు నివేదికలు సమర్పించాలన్నారు. అదే రోజు హైడ్రా, మున్సిపల్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమన్వయ ఏర్పాట్లను ఖరారు చేయాలని సూచించారు.

తొలి ఐదు రోజులు ప్రత్యేక పర్యవేక్షణ:

నవంబర 1న ఉదయం గ్రీన్ ట్యాంకర్ ద్వారా సరఫరా ప్రారంభించాలని, ప్రతి ఫిల్లింగ్ పాయింట్ వద్ద నాలుగు నుంచి ఐదు ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అధికారులు తొలి రెండు మూడు ట్రిప్పులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలన్నారు. ప్రారంభమైన తొలి నాలుగు నుంచి ఐదు రోజుల పాటు 24 గంటల పర్యవేక్షణ చేపట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని పారిశ్రామిక అవసరాలు, నిర్మాణ పనులు, ఉద్యానవనాల నిర్వహణ (గార్డెనింగ్), ఇతర తాగేతర అవసరాలకు సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. తద్వారా శుద్ధి చేసిన నీటి పునర్వినియోగాన్ని పెంచడం, తాగునీటి వృథాను తగ్గించడం, భూగర్భ జలాలను సంరక్షించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని.. ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 31, 2026

వాయు కాలుష్య నియంత్రణకు 'పవన్--ఐ3సీ'తో సాంకేతిక నిఘా

30కి పైగా సమాచార ప్రవాహాల అనుసంధానం..
ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లో నిరంతర పర్యవేక్షణ
కాలుష్యాన్ని ముందుగానే గుర్తించి చర్యలు చేపట్టాలి: భూపేందర్ యాదవ్



వాయు కాలుష్యం పెరిగిన తర్వాత స్పందించే విధానం నుంచి.. ముందుగానే అంచనా వేసి తక్షణ చర్యలు చేపట్టే దిశగా ముందుకు సాగుతున్నామని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) న్యూఢిల్లీలో అభివృద్ధి చేసిన 'పవన్--ఐ3సీ' సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. కేంద్రంలోని సాంకేతిక వ్యవస్థలు, కార్యాచరణ సన్నద్ధత, కాలుష్య నియంత్రణ పర్యవేక్షణ విధానాలను సమీక్షించారు.

ఎన్‌సీఆర్‌లో వాయు నాణ్యత నిఘా, విశ్లేషణ కోసం రూపొందించిన 'పవన్' వేదిక.. వివిధ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని ఒకేచోట అందుబాటులోకి తీసుకొస్తుంది. వాయు నాణ్యత, ఉద్గారాలు, వాతావరణం, ఉపగ్రహ చిత్రాలు, కెమెరా దృశ్యాలు, వాహన రాకపోకలు, ప్రజా ఫిర్యాదులు, నిబంధనల అమలుకు సంబంధించిన 30కి పైగా ఏపీఐలు, సమాచార ప్రవాహాలను అనుసంధానించారు.

ఢిల్లీ--ఎన్‌సీఆర్‌లో పనిచేస్తున్న 111 నిరంతర వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు, 2,300కు పైగా పరిశ్రమలు, 3,200కు పైగా క్రియాశీల నిర్మాణ ప్రదేశాలతోపాటు ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల సమాచారాన్ని ఈ వ్యవస్థ ద్వారా పర్యవేక్షించనున్నారు.

ఖచ్చితమైన సమాచారంతో సత్వర చర్యలు

ప్రాంతీయ వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు స్థానిక స్థాయిలో ఖచ్చితమైన సమాచారం, పూర్తి పారదర్శకత అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు. వేర్వేరు సంస్థల వద్ద విడివిడిగా ఉన్న సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా చర్యల్లో జాప్యాన్ని తగ్గించవచ్చన్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు ఒకే ధ్రువీకృత సమాచారాన్ని ఆధారంగా చేసుకుని కాలుష్య కారకాలపై వేగంగా చర్యలు తీసుకోవడానికి ఈ కేంద్రం తోడ్పడుతుందని తెలిపారు.

స్వచ్ఛమైన గాలిని సాధించడం ఏ ఒక్క సంస్థతోనో, రాష్ట్రంతోనో సాధ్యం కాదన్నారు. పంట వ్యర్థాల దహనం, పరిశ్రమల ఉద్గారాలు, కప్పి ఉంచని నిర్మాణ ప్రదేశాలను తక్షణమే గుర్తించి సంబంధిత సంస్థలను అప్రమత్తం చేయడం ఈ వేదిక ప్రత్యేకత అని వివరించారు. అందిన హెచ్చరికలపై అమలు సంస్థలు ఆలస్యం లేకుండా స్పందించాలని సూచించారు.

కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా నవంబర్ 5 నుంచి 20 వరకు ఎన్‌సీఆర్ ప్రాంతవ్యాప్తంగా నిర్మాణ, కూల్చివేత కార్యకలాపాలను నిలిపివేయనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

'గుర్తింపు--విశ్లేషణ--చర్య' విధానంలో నిర్వహణ

'గుర్తించు.. విశ్లేషించు.. చర్య తీసుకో' అనే సూత్రంతో పవన్--ఐ3సీ పనిచేస్తుందని భూపేందర్ యాదవ్ వివరించారు. ప్రస్తుత, గత కాలుష్య స్థాయులను విశ్లేషించడం, కాలుష్య మూలాలను గుర్తించడం, నియంత్రణ చర్యల ప్రభావాన్ని అంచనా వేయడం, క్షేత్రస్థాయిలో నిబంధనల అమలును పర్యవేక్షించడం దీని ప్రధాన లక్ష్యాలని తెలిపారు.

నిర్దేశిత ప్రమాణాలు, చట్టబద్ధ ఆదేశాలు, అమలు చేయాల్సిన నిబంధనల నుంచి ఉల్లంఘనలు నమోదైతే సంబంధిత సంస్థలకు హెచ్చరికలు వెళ్తాయి. అవసరమైన చర్యల కోసం అంశాన్ని ఉన్నతస్థాయికి తెలియజేసే సదుపాయం కూడా ఉంది. ఈ విధానం ద్వారా ముందస్తు జోక్యం, సత్వర నియంత్రణ చర్యలు సాధ్యమవుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతోపాటు స్థానికంగా కాలుష్యం ఒక్కసారిగా పెరిగినప్పుడు వెంటనే స్పందించేందుకు ఉపయోగపడుతుందన్నారు.

పరిశ్రమల నుంచి పంట వ్యర్థాల దహనం వరకు నిఘా

పర్యటనలో పరిశ్రమల ఉద్గారాలు, ఉపగ్రహాల ఆధారంగా పంట వ్యర్థాల దహనం గుర్తింపు, నిర్మాణ--కూల్చివేత ప్రదేశాల్లో ప్రత్యక్ష కెమెరా దృశ్యాలు, ధూళి కణాల సెన్సర్ల సమాచారాన్ని మంత్రి పరిశీలించారు. పంట వ్యర్థాల దహన ఘటనలను గత ఆరేళ్ల గణాంకాలతో పోల్చే సదుపాయాన్ని సమీక్షించారు.

ఓఖ్లా, భల్స్వా, ఘాజీపూర్, గ్రేటర్ నోయిడా, బంధ్వారీ చెత్త నిల్వ కేంద్రాల ప్రత్యక్ష దృశ్యాలు, వాతావరణ పరిస్థితులు, గాలి వేగం--దిశ, వర్షపాతం, తేమ వివరాలను కూడా ఈ వేదిక అందిస్తుంది. 'వాహన్' ద్వారా వాహన సమాచారం, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, గ్రీన్ ఢిల్లీ--సమీర్ యాప్‌ల ద్వారా ప్రజా ఫిర్యాదులు, యాంత్రిక రోడ్డు శుభ్రపరిచే వాహనాల కదలికలను పర్యవేక్షించవచ్చు. హరియాణా, పంజాబ్ ఇటుక బట్టీల్లో నిర్దేశిత బయోమాస్ ఇంధన వినియోగ నిబంధనల అమలును కూడా పరిశీలించనున్నారు.

ఢిల్లీ, హరియాణా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల కార్యాచరణ ప్రణాళికల్లో పెండింగ్ చర్యలను రాష్ట్రం, రంగం, అంశాలవారీగా పర్యవేక్షించే వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాహన, పారిశ్రామిక కాలుష్యం, రోడ్డు ధూళి, పంట వ్యర్థాలు, పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ, డీజిల్ జనరేటర్లు, పర్యావరణహిత దహనవాటికలు తదితర అంశాలను ఇందులో చేర్చారు.

కార్యక్రమంలో సీఏక్యూఎం చైర్‌పర్సన్ రాజేశ్ వర్మ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్‌పర్సన్, కేంద్ర పర్యావరణ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ అమన్‌దీప్ గార్గ్‌తోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బుర్జ్ ఖలీఫా, సెంటోసా ఆన్‌లైన్ బుకింగ్‌లకు యూపీఐ

యూఏఈ, సింగపూర్ వెళ్లే భారత పర్యాటకులకు సులభతరమైన చెల్లింపులు
పది దేశాల్లో అందుబాటులో భారత డిజిటల్ చెల్లింపు సేవలు

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), సింగపూర్ సందర్శించే భారత పర్యాటకులకు డిజిటల్ చెల్లింపులు మరింత సులభతరమయ్యాయి. దుబాయ్‌లోని 'అట్ ది టాప్, బుర్జ్ ఖలీఫా', సింగపూర్‌లోని 'రిసార్ట్స్ వరల్డ్ సెంటోసా' ఆకర్షణలకు ఆన్‌లైన్‌లో బుకింగ్‌లు చేసుకునేందుకు యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు అందుబాటులోకి వచ్చాయి. భారతీయులు తమకు పరిచయమైన యూపీఐ యాప్‌లతోనే ఈ చెల్లింపులు చేయవచ్చు.

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అంతర్జాతీయ విభాగమైన ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ (ఎన్ఐపీఎల్) భాగస్వామ్యాల ద్వారా ఈ సదుపాయం కల్పించింది. యూఏఈలో ఆన్‌లైన్ బుకింగ్‌లకు యూపీఐ సేవలను ప్రవేశపెట్టే భాగస్వామ్యాన్ని 2026 జూలై 29న, సింగపూర్‌కు సంబంధించిన భాగస్వామ్యాన్ని సెప్టెంబర్ 9న ప్రకటించింది. యూఏఈలో నియోపే, ఎమ్మార్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి 'అట్ ది టాప్, బుర్జ్ ఖలీఫా' ఆన్‌లైన్ బుకింగ్‌లకు యూపీఐ చెల్లింపులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ--కామర్స్ లావాదేవీలకు యూపీఐను అమలు చేసిన తొలి యూఏఈ పర్యాటక ఆకర్షణగా ఇది నిలిచింది. సింగపూర్‌లో చెల్లింపు సేవల సంస్థ ఫోమో పేతో కలిసి రిసార్ట్స్ వరల్డ్ సెంటోసాకు యూపీఐ సేవలను విస్తరించారు. ఇందులోని యూనివర్సల్ స్టూడియోస్ సింగపూర్, సింగపూర్ ఓషనేరియం, అడ్వెంచర్ కోవ్ వాటర్‌పార్క్ వంటి ఆకర్షణలకు ఆన్‌లైన్ బుకింగ్‌ల సమయంలో యూపీఐ ద్వారా చెల్లించవచ్చు. 2025లో సింగపూర్‌ను 12 లక్షల మంది భారతీయులు సందర్శించిన నేపథ్యంలో ఈ సదుపాయం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతర్జాతీయ పర్యాటక కేంద్రాల్లో విశ్వసనీయమైన, సులభమైన చెల్లింపు సేవలకు పెరుగుతున్న డిమాండ్‌ను ఈ అనుసంధానం తీర్చనుంది. భారత్‌తో యూఏఈ, సింగపూర్‌ల డిజిటల్, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయనుంది. డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించడం, సరిహద్దులు దాటిన వాణిజ్య చెల్లింపులను సులభతరం చేయడం, భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటే అంతర్జాతీయ భాగస్వామ్యాలకు కట్టుబడి ఉన్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటికే పారిస్‌లోని ఈఫిల్ టవర్ టికెట్లను యూపీఐ ద్వారా కొనుగోలు చేసే సదుపాయాన్ని 2024 జనవరి 26న ప్రారంభించారు. ప్రస్తుతం సింగపూర్, యూఏఈ, ఫ్రాన్స్, మారిషస్, నేపాల్, భూటాన్, ఖతార్, శ్రీలంక, కంబోడియా, గ్రీస్ దేశాల్లో యూపీఐ చెల్లింపులకు ఆమోదం ఉన్నట్లు ప్రకటన పేర్కొంది. ప్రధానమంత్రి ఉజ్బెకిస్థాన్ పర్యటన సందర్భంగా 2026 ఆగస్టు 30న ప్రకటించిన వాణిజ్య ఒప్పందం మేరకు.. యూపీఐ సేవలు అందుబాటులోకి రానున్న 11వ దేశంగా ఉజ్బెకిస్థాన్ చేరనుందని తెలిపింది.

పెట్టుబడులకు, ప్రజల జీవన ప్రమాణాలకు హైదరాబాద్‌ను అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతాం

యువతకు నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు.. జిల్లాల విద్యార్థులకూ ఐటీ రంగంలో ప్రాధాన్యం
ఇన్ఫోసిస్ విస్తరణతో హైదరాబాద్‌పై అంతర్జాతీయ సంస్థల విశ్వాసం మరింత బలోపేతం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



పెట్టుబడులకు అనుకూలమైన నగరంగానే కాకుండా, ప్రజలు మెరుగైన జీవన ప్రమాణాలతో జీవించేందుకు అనువైన ప్రపంచస్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెరుగైన మౌలిక సదుపాయాలు, వేగవంతమైన పరిపాలన, నిరంతర విద్యుత్ సరఫరా, పర్యావరణహిత అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ?మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సమీపంలోని పోచారం ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో విస్తరణలో భాగంగా నిర్మించిన నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్ఫోసిస్ ప్రతినిధులు వారికి ఘన స్వాగతం పలికారు. సంస్థ ప్రస్థానం, అంతర్జాతీయ కార్యకలాపాలు, పోచారం క్యాంపస్ ప్రత్యేకతలు, నూతన భవన విస్తరణ, ఆధునిక సదుపాయాలపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఉప ముఖ్యమంత్రి, మంత్రికి వివరించారు. అనంతరం వారు నూతన కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇన్ఫోసిస్ సంస్థ హైదరాబాద్‌లో మరోసారి పెట్టుబడులు పెట్టడం నగరంపై ఆ సంస్థకున్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే 48 వేల మందికి పైగా ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇన్ఫోసిస్, పది లక్షల చదరపు అడుగులకు పైగా విస్తీర్ణంలో నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడం రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

??ఐటీ రంగం వేలాది కుటుంబాల జీవితాల్లో ఆర్థిక, సామాజిక మార్పులకు కారణమైందని, యువతకు ఉపాధితోపాటు కుటుంబాల అభ్యున్నతికి బాటలు వేసిందని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ)తో సాంకేతిక రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడుతున్న నేపథ్యంలో యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ, ప్రాక్టికల్ అనుభవం, ఉద్యోగావకాశాలు కల్పించాలని సూచించారు. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యాన్ని పెంచాలని, ముఖ్యంగా జిల్లాల కళాశాలల విద్యార్థులకు ఐటీ రంగంలో సమాన అవకాశాలు కల్పించాలని ఇన్ఫోసిస్‌ను కోరారు.

రాహుల్ స్పందించకపోవడంతో.. సోనియాకు వ్యాపార సంఘాల లేఖ



సీఈసీ రాజీనామా చేయాలనే డిమాండుతో నవంబర్ 1న మెగా ర్యాలీకి కాంగ్రెస్ పిలుపునిచ్చింది. పండగ వేళ ఈ ఆందోళన కారణంగా తాము నష్టపోతామని, ర్యాలీ ని వాయిదా వేసుకోవాలని దేశ రాజధానిలోని వ్యాపార సంఘాలు (ణవశ్రీష్ట్రఱ ్తీఘ్నవతీం) రాహుల్ గాంధీని పలుమార్లు అభ్యర్థించాయి. ఆయన నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో.. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' (జు×) లేఖ రాసింది. తమ వ్యాపారాలకు ఎంతో కీలకమైన దీపావళి పండగకు ముందు ర్యాలీలు నిర్వహించడం వల్ల దిల్లీలోని అనేక ప్రధాన మార్కెట్లలో వాణిజ్య కార్యకలాపాలకు అంతరాయం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

వ్యాపారంపైనే ఆధారపడుతున్న కుటుంబాల గురించి ఆలోచించి, కాంగ్రెస్ ర్యాలీని నవంబర్ 10 లేదా 11వ తేదీలకు వాయిదా వేయాలని సోనియా (ూశీఅఱు +ఖఅఎష్ట్రఱ)కు సీటీఐ విజ్ఞప్తి చేసింది. లేదంటే వాణిజ్య ప్రాంతాలకు దూరంగా నిరసన ప్రదేశాన్ని మార్చాలని లేఖలో కోరింది. 'మేము రాజకీయ ప్రదర్శనను వ్యతిరేకించట్లేదు. దానివల్ల పండగ సీజన్‌లో వ్యాపారాలు, జీవనోపాధిపై పడే ప్రభావంపైనే ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఈ ర్యాలీ వల్ల ఇరుకైన దిల్లీ వీధుల్లోకి లక్షలమంది నిరసనకారులు, 20వేల వాహనాలు వచ్చే అవకాశం ఉంది. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వాణిజ్య ప్రాంతాలలో దాదాపు రూ.12వేల కోట్ల విలువైన వ్యాపారం ప్రభావితం అవుతుంది' అని సీటీఐ ఛైర్మన్ బ్రిజేశ్ గోయల్ లేఖలో తెలిపారు.

అవినీతికి తావులేకుండా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ, వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి

హైదరాబాద్, అక్టోబర్ 30: జన తెలంగాణ

టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, కమర్షియల్ ఉ ఐటీ) శ్రీ వి. శివాజీ, డైరెక్టర్ (హెచ్ఆర్ ఉ ఫైనాన్స్) కృష్ణారెడ్డి, డైరెక్టర్ (కమర్షియల్) సీహెచ్. చక్రపాణి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పి. నారాయణ, విజిలెన్స్ కమిటీ సభ్యులు ఎం.జి. గోపాల్, ఐఏఎస్ (రిటైర్డ్) తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్‌పై అవగాహన కార్యక్రమం

విజిలెన్స్ కమిటీ సమావేశంలో భాగంగా ఉద్యోగులకు ప్రత్యేక విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్లు, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ ఉద్యోగులందరూ అవినీతికి దూరంగా ఉంటూ నిజాయితీ, నిబద్ధత, నైతిక విలువలతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే విజిలెన్స్ విచారణ, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు, సస్పెన్షన్, ఉద్యోగం నుంచి తొలగింపు వంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదైతే క్రిమినల్ విచారణ, న్యాయస్థానంలో శిక్షలు, జరిమానాలు వంటి చట్టపరమైన పరిణామాలు కూడా ఉంటాయని తెలిపారు.

అవినీతి కారణంగా ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలు, పిల్లలు కూడా సామాజికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ ప్రతిష్ఠను కాపాడాలని, వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో ు+ూాణజూ అప్రమత్తం

హైదరాబాద్‌లో భారీ వర్షాల నేపథ్యంలో నగర పరిధిలోని మూడు సర్కిళ్లలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు సీఎండీ తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, జు¬ వాహనాలు, ట్రీ కటింగ్ యంత్రాలు, ఇతర అత్యవసర పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు, సరఫరా అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ తీగలు తెగిపడినా, చెట్లు లేదా కొమ్మలు విద్యుత్ లైన్లపై పడినా వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ తీగలు, స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, తెగిపడిన తీగలను లేదా విద్యుత్ లైన్లపై పడిన చెట్ల కొమ్మలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయరాదని హెచ్చరించారు.

విద్యుత్ ఫిర్యాదులకు 24 గంటల సేవలు

విద్యుత్ అంతరాయాలపై వినియోగదారులు 24 గంటలూ అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్ 1912, వాట్సాప్ నంబర్ 8712441912, ు+ూాణజూ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని సంస్థ తెలిపింది. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ఫ్యూజ్ ఆఫ్ కాల్ సిబ్బంది లేదా సంబంధిత ఏఈ, ఏడీఈ, డీఈ, ఎస్ఈ, సీఈ అధికారులకు సమాచారం అందించాలని కోరింది.

ఈ సమావేశంలో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని అన్ని సర్కిళ్ల చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

హైదరాబాదు అక్టోబర్ 30 జన తెలంగాణ

ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు తెలంగాణ విద్యుత్ శాఖకు చెందిన ు+ూాణజూ సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. భీమవరం ప్రాంతంలో రాత్రి వేళల్లోనూ క్షేత్రస్థాయిలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటూ, విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

బీజేపీ తో పొత్తుకు తహ తహ లాడుతున్న బిఆర్ఎస్

మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు

హైదరాబాద్ అక్టోబర్ 30 జన తెలంగాణ

బావ బామ్మర్దులు చంద్రబాబు ను తెగ పొగుడుతున్నారనీ బీజేపీ తో పొత్తుకు తహ తహ లాడుతున్న బిఆర్ఎస్. అని తెలిపారు మీ చీకటి ఒప్పందం అర్థం అయిందనీ ఏ నోటి తో చంద్రబాబు నాయుడు ను అనరాని మాటలు అన్నారు గుర్తుందా... బీజేపీ తో పొత్తు లో భాగం గానే చంద్రబాబు ను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం లో బావ బామర్దులు ఉన్నారనీ మా మీద అడ్డగోలు అబద్ధాలతో యాగి చేసే మీ సోషల్ మీడియా చంద్రబాబు ను టీడీపీ ని బీజేపీ ని ఏం అనకుండా ఉంటున్నప్పుడే అర్థం అయింది మీ చీకటి ఒప్పందం.. అని పేర్కొన్నారు బీజేపీ పొత్తుకు రెడీ చంద్రబాబు తో సయోధ్యకు మీరు ప్రయత్నిస్తున్నారు.. దమ్ము ఉంటే మీ ఎంఎల్సీ క్యాండెట్స్ ను ప్రకటించండనీబీజేపీ కి సాయం చేయడం కోసం మహబూబ్నగర్ వదులుకుంటున్నారురా, నల్గొండ ఎంఎల్సీ కి మీకు వాళ్ళ సాయం కోసం స్కెచ్ వేసుకుంటున్నారుమీ దొంగ చాటు బంధాన్ని తెలంగాణ ప్రజల ముందు సాక్ష్యాలతో బయటపెడతాం అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు

ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా రెవెన్యూ అధికారుల వినతి మేరకు హైడ్రా చర్యలు

హైదరాబాద్, అక్టోబర్ 30: జన తెలంగాణ



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, గుట్టలబేగంపేట విలేజ్ సర్వే నంబరు 63లో ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఈ సర్వే నంబరులో మొత్తం 78 ఎకరాలుండగా.. ఇందులో కొంత భూమి ఇప్పటికే కబ్జాలై.. నివాసాలు వచ్చాయి. ఈ భూమి తమ పూర్వీకులదని కొంతమంది అమ్ముకుంటూ వస్తున్నారు. అలాగే మరి కొంతమంది ప్రహరీలు నిర్మించుకుని భూమిని కాపాడుతున్నారు. ఈ వివాదం హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు స్టే ఇచ్చింది. ఈ స్టేటస్ కో ఉత్తర్వులను పట్టించుకోకుండా.. అక్కడ ప్లాట్ల అమ్మకాలు కొత్తగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు హైడ్రాను ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం అక్కడ యథాస్థితి కొనసాగేలా చర్యలు తీసుకోవాలని హైడ్రాను రెవెన్యూ కోరింది. ఈ మేరకు శుక్రవారం గుట్టల బేగంపేటలోని సర్వే నంబరు 63లో హైడ్రా ఫెన్సింగ్ వేసింది. 500ల మీటర్లకు పైగా ఫెన్సింగ్ వేసి ఆక్రమణలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంది. రెవెన్యూ అధికారుల సమక్షంలో హైడ్రా ఈ చర్యలు తీసుకుంది.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 31, 2026

పట్టభద్రుల ఎన్నికలతో ప్రతిపక్షాలు గల్లంతు

•అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి
•ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు పట్టభద్రుల ఉచిత ఓటర్ నమోదు కార్యాలయం టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్మెన్ నేనావత్ పత్య నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం లతో కలిసి ప్రారంభిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కాంగ్రెస్ శ్రేణులు చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన తో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ విద్య ఉద్యోగాలలో పెద్దపీట వేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ ఉద్యోగులకు తమ హక్కులను నెరవేరుస్తూ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాలను చూసి పట్టబదులందరూ కాంగ్రెస్ పక్షాన ఉన్నారని వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలన్నీ కనుమరుగ అవుతాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు ఎన్రోల్మెంట్ కేంద్రాన్ని శుక్రవారం పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని టీపీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంలతో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించి, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియను సమర్థంగా నిర్వహించి అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నమోదు కేంద్రం ఇన్చార్జులు ఎంగలి ప్రసాద్, నాగిళ్ల వెంకటేష్, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ప్రశాంతి రవికుమార్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, ఎంఏ ఖలీల్, మాజీ వార్డ్ సభ్యుడు పూసల సత్యం, కొండల్ రెడ్డి, అబ్దుల్ అలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ఫరీద్, నియోజకవర్గ నాయకులు ఫిరోజ్, శ్రీ నాయక్, మల్లేష్ నాయక్, గుద్దేటి శివ, కుమార్ గౌడ్, నాజర్, రఫీ, పూసల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలి.రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలకు ఎమ్మెల్సీ ఓటుతో సమాధానం చెప్పాలి

•అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి
•బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ సూచించారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలోని భవిత జూనియర్, డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేట్లను కలిసి ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు ఎంతో విలువైనదని, యువత తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలవాలని అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేసిందో పట్టభద్రులు ఆలోచించాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే సమయం ఆసన్నమైందని అన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు."మీ ఓటు మీ గొంతుక.. మీ ఓటు మీ భవిష్యత్తుకు బాట" అని పేర్కొంటూ, పట్టభద్రుల హక్కుల పరిరక్షణ కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని బొడ్డుపల్లి కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లావత్ లక్ష్మణ్, చాట్ల ప్రశాంత్, రాంబాబు, శ్రీరాములు, వెంకట్

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

•కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
•మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపు



తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని జైపాల్ యాదవ్ సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. 2023 అక్టోబర్ 31వ తేదీ నాటికి డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. ఇందుకోసం ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఫోటో, మొబైల్ నంబర్ వివరాలతో నవంబర్ 6వ తేదీలోగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లేదా సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. బీఎల్ఓలు, సంబంధిత రెవెన్యూ అధికారుల సహకారంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని జైపాల్ యాదవ్ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ ఆచరణలోకి రాకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయలేదని, డీఏ బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందించడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన సుమారు రూ.8 వేల కోట్ల పీఎఫ్ బకాయిల అంశంలోనూ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు హామీలు ఇచ్చిన ప్రియాంక గాంధీ సైతం నిరుద్యోగులను నిరాశపరిచారని జైపాల్ యాదవ్ విమర్శించారు. ఆరు లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలం గడుపుతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేపట్టిన ఉద్యోగ నియామకాల ప్రక్రియలో ఎంపికైన వారికి ఇప్పుడు నియామక పత్రాలు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం తన ఘనతగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు.

బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పార్టీ శ్రేణులకు జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. మండల, గ్రామ, జిల్లా స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల తరపున పోరాటం చేయాలని కోరారు.

వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. గతంలో వాణీదేవిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు ఏ విధంగా కృషి చేశాయో, అదే స్ఫూర్తితో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ విజయం సాధించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కల్వకుర్తి ప్రజల రుణం తీర్చుకుంటా

తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిదని జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవకే అంకితమవుతానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ బీఆర్ఎస్‌కి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. విలేకరుల సమావేశంలో కాటన్ అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు,భావండ్ల మధు భీమ్లా నాయక్,భగత్ సింగ్,బాలయ్య, కిషోర్ ,రామకృష్ణ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బి. గౌరారం గ్రామంలో రీ-సర్వే పనుల క్షేత్రస్థాయి పరిశీలన

•సర్వే నంబర్ 43లో రీ-సర్వే పనులను సందర్శించి పరిశీలించిన అధికారులు



నాంపల్లి మండల పరిధిలోని బి. గౌరారం గ్రామంలో సర్వే నంబర్ 43లో నిర్వహిస్తున్న భూముల రీ-సర్వే పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియను సర్వే పనుల పురోగతిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

రీ-సర్వేలో భాగంగా భూముల సరిహద్దులు సర్వే నంబర్లు భూముల విస్తీర్ణం సంబంధిత భూ రికార్డుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.భూ రికార్డుల్లో నమోదైన వివరాలకు క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులకు మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉంటే వాటిని గుర్తించి సంబంధిత వివరాలను నమోదు చేయడంపై దృష్టి సారించారు.రీ-సర్వే ప్రక్రియ ద్వారా భూములకు సంబంధించిన వివరాలను స్పష్టంగా గుర్తించి భవిష్యత్తులో భూ వివాదాలు సరిహద్దుల సమస్యలు తలెత్తకుండా చూడటం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతులు భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రీ-సర్వే పనులను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

భూముల సర్వే అనేది రైతులకు భూ యజమానులకు ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన వివరాలను జాగ్రత్తగా పరిశీలించి సరైన సమాచారాన్ని రికార్డుల్లో నమోదు చేయాలని పేర్కొన్నారు.రీ-సర్వే పనుల్లో స్థానిక రైతులు భూ యజమానులు తమ భూములకు సంబంధించిన పత్రాలు ఇతర వివరాలను అధికారులకు అందించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ), సర్వేయర్ రీ-సర్వే పనులకు సంబంధించిన అధికారులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం లో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చెయ్యాలి

•రాష్ట్రం లో పది సెంటర్ లు ఏర్పాటు చేయాలీ
•పల్లా దేవేందర్ రెడ్డి
•అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా అధ్యక్షులు



దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని, విజయవాడ కేంద్రంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కోర్టు వెంటనే అమల్లోకి తేవాలని

త్వరితగతిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అగ్రిగోల్డ్ బాధితుల సంఘం సమావేశం దేవరకొండ సిపిఐ కార్యాలయం లో శుక్రవారం ఏం యాదగిరి అధ్యక్షత న జరిగింది. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ. గడిచిన 12 సంవత్సరాలు గా పోరాడుతున్నా పాలకులు పట్టించుకోవటం లేదని భాదను వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు రాష్ట్రంలో 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేకపోతే బాధితులు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని, తద్వారా వారిపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. తెలంగాణలో 3 సెంటర్ లకు బదులు 10 కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాధితులకు సౌలభ్యంగా ఉంటుందని సూచించారు.

అగ్రిగోల్డ్ భాదితులు ధైర్యంగా ఉండాలని సమస్య పరిష్కారానికి అసోసియేషన్ నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. కోర్టు పర్యవేక్షణలో అగ్రిగోల్డ్ భూములకు వేలం నిర్వహించాలని భూములను చిన్నచిన్న కమతాలుగా చేసి బహిరంగ వేలం ద్వారా విక్రయించడం వలన అధిక మొత్తంలో డబ్బు సమకూరుతుందని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వెరిఫికేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు ఏం యాదగిరి జి శ్రీనివాస్ , వి కేశవులు, బి కుమార్, డి సతీష్, ఆర్ వెంకన్న, వనం భాస్కర్, సిహెచ్ రాజేష్,ఎ సుమతి ,జి హేమలత, వి బాబు సంతోష లింగయ్య తదితరులు పాల్గొన్నారు

వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత విస్తృతం చేయాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత విస్తృతం చేయడంతో పాటు రైతులకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సులభంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రిస్టాక్ డిజిటల్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అగ్రిస్టాక్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం అగ్రి స్టాక్ డిజిటల్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని, ఇందులో రైతు గుర్తింపు సంఖ్య, భౌగోళిక సమాచారంతో కూడిన గ్రామ మ్యాపుల నమోదు, పంట సాగు నమోదు రిజిస్ట్రీలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో రైతు ఐడిల నమోదులో 70.4 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, జిల్లాలోని గ్రామాల మ్యాపులను జియో రిఫరెన్స్ చేయడం జరిగిందని తెలిపారు. వానాకాలం 2026 సీజన్‌కు సంబంధించి జిల్లాలో వ్యవసాయ ప్లాట్లు డిజిటల్ క్రాప్ సర్వేకు గుర్తించగా, స్వచ్ఛంద కార్యకర్తల ద్వారా పంటల వివరాలను 88.63 శాతం నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు మార్కెటింగ్, పౌరసరఫరాలు, ఎరువుల నిర్వహణ, విత్తన పంపిణీ, పంటల బీమా, బ్యాంకింగ్, వ్యవసాయ రుణాలు, పిఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ తదితర రంగాలలో అగ్రిస్టాక్ అప్లికేషన్‌ను వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుల వివరాల ఆధారంగా ఎరువుల బుకింగ్, విక్రయాలు, విత్తనాల పంపిణీ, ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లు, పంటల బీమా, వ్యవసాయ రుణాలు వంటి సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని వివరించారు. అగ్రిస్టాక్ ద్వారా వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి రైతులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డాన్స్ మాస్టర్ శేఖర్ కు అండగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

•రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత.. మరో రూ. 5 వేలు సహాయం అందించిన భావండ్ల మధు

కల్వకుర్తి పట్టణంలోని 21 వ వార్డు ఇందిరానగర్ కాలనీ లో నివాస ఉంటున్న డాన్స్ మాస్టర్, రిపోర్టర్, ఏదుల శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న డాన్స్ మాస్టర్ శేఖర్ ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా శేఖర్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు రూ 5 వేలు సహాయం అందించడంతోపాటు కుటుంబానికి నెల రోజులపాటు సరిపడ కిరాణా సరుకులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ. శేఖర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని కుటుంబానికి భరోసా కల్పిస్తానని తెలిపారు కష్టకాలంలో బాధిత కుటుంబాన్నికి అండగా ఃనిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయన వెంట సూర్య లత కాటన్ మిల్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బావండ్ల మధు, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, భగత్ సింగ్, బండారి శ్రీను వట్టెపు కిషోర్, భీమ్లా నాయక్, రామకృష్ణ, రవి తదితరులు ఉన్నారు.

పట్టభద్రుల ఓటు కోసం బీజేపీ నమోదు బాట!

- నవంబర్ 6లోగా నమోదు చేసుకోవాలి..
ముక్కు శ్రీనివాస్ రెడ్డి.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బీజేపీ పినపాక మండల శాఖ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మండలంలోని వెంకట్రావుపేట, చేగర్శల గ్రామాల్లో బీజేపీ నాయకులు పట్టభద్రులను కలిసి ఓటు నమోదు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కో-కన్వీనర్ ముక్కు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6వ తేదీలోగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పట్టభద్రుల ఓటు హక్కుకు ప్రాధాన్యత ఉందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ పినపాక మండల అధ్యక్షుడు ధూళిపూడి శివప్రసాద్, పట్టభద్రుల ఎమ్మెల్సీ మండల కన్వీనర్ రామకృష్ణ, కో-కన్వీనర్ సతీష్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 31, 2026

ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులలో సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను టెండర్ ప్రక్రియ ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనులను త్వరితగతిన పూర్తిచేసి జూనియర్ కళాశాలకు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా గణిత పాఠ్యాంశాలను బోధించి, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, రిజిస్టర్లు, పడకలు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య, ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకోవడానికి గల కారణాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించి గర్భిణులు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి, రెవెన్యూ సంబంధిత పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై తహసిల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరాలు అడిగి నిర్మాణ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం జన్నారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి నిర్మాణంలో ఉన్న ప్రహరీ గోడ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు, విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న సౌకర్యాలు, భోజన మెనూ అమలును పరిశీలించారు. విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న అదనపు గదుల పనులను పరిశీలించారు. పనులు దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నందున మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రోగులకు అందుతున్న చికిత్స, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదైన గ్రామాల వివరాలను సేకరించి, సంబంధిత ప్రాంతాలలో నీటి నమూనాలను పరీక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వారానికొకసారి / కనీసం నెలకు ఒకసారి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ జి. బక్కయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ రెవెన్యూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, వివిధ దశలలో ఉన్న ఇండ్ల వివరాలు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జల్సా సీరతున్ నబీ సభ కు పటిష్ట బందోబస్తు కల్పించాలి



మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్, ఈద్గా కమిటీ, ఉ జమియత్ ఉలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో రేపు దేవరకొండ పట్టణంలోని ఆఖ్సా మస్జీద్ లో శనివారం సాయంత్రం తలపెట్టిన 36 వ, జల్సా సీరతున్ నబీ సభ కు పటిష్ట బందోబస్తు కల్పించాలని శుక్రవారం నగర సీఐ పి వెంకట్ రెడ్డి ని ఈద్గా కమిటీ కోరింది ఈ యొక్క సభ కు ముఖ్య అతిథులు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి మత పెద్దలు, జమియత్ నేతలు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ జల్సా కు దేవరకొండ నియోజకవర్గం పరిసరాల నుండి 3 నుండి నాలుగు వేల మంది ప్రజలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సభ సజావుగా సాగేందుకు పటిష్ట బందోబస్తు కల్పించాలని ఈ సందర్భంగా కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ ప్రధాన కార్యదర్శి యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు యం ఏ సాలర్ ఖదీర్, యండి సలీమ్, ఖాజా మైనొద్దీన్, సయ్యద్ దస్తగిర్, యం ఏ ఖాలేఖ్, ఎస్ కే ఇల్యాస్ బాబా, తదితరులు ఉన్నారు

ఆంధ్రప్రదేశ్ కి మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ సహాయక బృందాలు..



ఆంధ్రప్రదేశ్ లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణకు తెలంగాణ విద్యుత్ సంస్థ సహాయక బృందాలను పంపింది,టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ పాటిల్,ఐఏఎస్ ఆదేశాల మేరకు నల్లగొండ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ నుండి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు,తుఫాన్ కారణంగా ఏపీలోని తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి,కృష్ణా జిల్లాలలో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల నేలకూలాయి,పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక వాహనాలు,అత్యాధునిక బ్యాటరీ ట్రీ ప్రూనర్లు,అత్యవసర పరికరాలతో మిర్యాలగూడ డివిజన్ విద్యుత్ ఉద్యోగులు,సిబ్బంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బయలుదేరారు,ఉన్నతాధికారులు జెండా ఊపి బృందాల వాహనాలను ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆచారి,డివిజన్ ఏడీఈలు తిరుపతయ్య,కోడిరెక్క రవికుమార్,ఇందిరా,ఏఈలు వినోద్ కుమార్,రవీందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,జానయ్య,కృష్ణారెడ్డి,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు మారం శ్రీనివాస్,వీరభద్రం,ఎల్లయ్య చారి,బిక్షం,జలంధర్,భాస్కర్,సతీష్, వెంకటరత్నం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉప్పాకలో ఏడాది గడిచిన పూర్తికాని పంచాయతీ భవనం...?

●- నిధుల కొరతా.. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా...?

●- అర్ధాంతరంగా నిలిచిన పనులు పూర్తి చేయాలని గ్రామస్థుల డిమాండ్...!



గ్రామస్థాయి పరిపాలనకు కేంద్రబిందువుగా ఉండాల్సిన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఉప్పాక గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల పరిధిలోని ఉప్పాక గ్రామపంచాయతీలో నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభించి ఏడాది గడుస్తున్నా నేటికీ పూర్తికాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఎంతో ఆశతో ప్రారంభించిన పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో గ్రామ పరిపాలనకు సొంత కార్యాలయం లేకుండా పోయింది.గ్రామపంచాయతీ కార్యాలయం అందుబాటులో లేకపోవడంతో సర్పంచ్, పంచాయతీ సిబ్బంది పరిపాలనాపరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ప్రజల సమస్యలపై సమావేశాలు నిర్వహించడం, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సేవలు అందించడం, ఇతర పరిపాలనా కార్యక్రమాలు చేపట్టడంలో తాత్కాలిక వసతులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కార్యాలయం నిర్మాణం పూర్తికాకపోవడంతో పాలనా సేవలపై ప్రభావం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- నిలిచిన పనులు.. నిర్మాణానికి ఉన్న అడ్డంకులు ఏమిటో...?

భవన నిర్మాణ పనులు ఏ కారణంతో నిలిచిపోయాయన్నది ఇప్పటికీ స్పష్టత లేకుండా పోయిందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. నిధుల కొరత కారణమా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? లేక సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపమా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణానికి ఎంత మొత్తం నిధులు మంజూరయ్యాయి? ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? ఇంకా ఎన్ని పనులు పూర్తి చేయాల్సి ఉంది? అనే వివరాలను అధికారులు వెల్లడించాలని కోరుతున్నారు. పనులు నిలిచిపోయినా సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన సమాచారం లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

- అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలి.

గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందాలంటే సొంత పంచాయతీ కార్యాలయం అత్యవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్, ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖల అధికారులు స్పందించి నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించి నిర్ణీత గడువులోగా భవనాన్ని పూర్తి చేసి గ్రామపంచాయతీకి అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం కొనసాగిస్తే గ్రామస్థులంతా ఏకమై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

- కార్యాలయం లేక పాలనకు ఇబ్బందులు : సర్పంచ్ మట్ట బాబురావు.

గ్రామ ప్రజలకు సంబంధించిన సమస్యలపై చర్చించడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలు, ఇతర పంచాయతీ పరిపాలనా కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాలయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భవనం అందుబాటులో లేకపోవడంతో ప్రతి కార్యక్రమానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ మట్ట బాబురావు కోరారు. గ్రామ పరిపాలన సజావుగా సాగేందుకు నూతన పంచాయతీ కార్యాలయ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి,

●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలని, కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయంలో వివిధ రెవెన్యూ అంశాలకు సంబంధించి జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ జి.ఓ. నం.76, 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి క్రింద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన వివిధ ధ్రువపత్రాల దరఖాస్తుల పరిష్కార స్థితిగతులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశించిన కాలపరిమితి లోగా పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి, ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ఫైళ్లతో పాటు మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ విధులలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డి.ఎం నేడు



టి.జి.ఎస్ ఆర్.టి.సి రాణిగంజ్ డిపో పరిధిలో తేదీ 31-10-2026 శనివారం నాడు డయల్ యువర్ డి.ఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రాణిగంజ్ డిపో మేనేజర్ రవీందర్ గారు తెలిపారు రాణిగంజ్ డిపో పరిధిలో ఉన్న సర్వీసులపై అవగాహన మరియు కొత్త సర్వీసుల పునరుద్ధరీకరణ ప్రయాణికులకు ఆర్.టి.సి వల్ల జరిగే ప్రయోజనాలు పెళ్లి మరియు శుభకార్యాలకు బస్సు బుక్ చేసుకోవడం కొరకు మరియు ప్రజలు వారి సమస్యలపై సూచనలు సలహాలు తెలియజేయాలని కోరారు మధ్యాహ్నం 15:00 గంటల నుండి 16:00 గంటల వరకు ఫోన్ నెంబర్ కు ఫోన్ 9959226147 చేయగలరని సూచించారు

వైద్యం పేరుతో పేషెంట్ల వద్ద నుండి విచ్చలవిడిగా అధిక మొత్తంలో సొమ్ములు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రత్యేక నిఘాఉంచి ప్రభుత్వా లుప్రజలను ఆదుకోవాలి.



అంతంతమాత్రమేఆదాయాల తోఇబ్బందులు పడుతూ కుటుంబ పోషణ భారమవుతున్న ప్రస్తుత పరిస్థితులను అధిగమించడానికి బడుగు బలహీనవర్గాలు, మధ్యతరగతి పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు ప్రస్తుత సమాజంలో ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడలేక ప్రజలు సతమతమవుతున్నారు.

కరోనా మొదలగు ప్రకృతి వైఫల్యాలతో ప్రజలు అనేకఇబ్బం దులకు గురైన సంగతి తెలిసినదే,

సుమారు సంవత్సర కాలంగా

ఎల్ ని నో ప్రభావం తో అతివృష్టి అనావృష్టిలమధ్య, పెరుగుతున్న నిత్యావసర సరుకులను అధిక ధరలు పెట్టి కొనలేక మధ్యతరగతి ప్రజలు ఉసూరు మంటున్నారు.

ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, తుఫాన్, ఎల్ ని నో ప్రభావంతో కరువు రానున్నదని భయభ్రాంతులవుతున్నప్రజల పైగోరుచుట్టుపై రోకలిపోటు తగిలినట్లుగా, సీజనల్ వ్యాధులు, ఇతర వ్యాధులతో

ప్రైవేట్ఆస్పత్రులకు వెళుతున్న రోగుల వద్దనుండి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ వైద్యుల బండారం అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ హెచ్చరికలతో రోగుల వద్ద నుండి ప్రైవేట్ ఆస్పత్రులు చేస్తున్న నిలువుదోపిడీ బహిర్గతమయింది.

11 వేల రూపాయలు విలువ చేసే ఒక ఇంజక్షన్ చేసి 1 లక్ష 30 వేల రూపాయలు రోగి వద్ద నుండి వసూలు చేయడంతో ప్రైవేట్ వైద్యుల బండారం బహిర్గతమయ్యింది.

విద్య, వైద్యం కోసం అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు సంబంధిత సంస్థలు వసూలు చేస్తున్న ఫీజులు చెల్లించలేక తమ ఇబ్బందులు పట్టించుకునే నాధుడు లేక బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు తమ సమస్యలు తీర్చే వారు లేక భగవంతుడిపై భారం వేసి తమ సమస్యలు తీరక జాతస్య మరణం ధ్రువం అనే పరిస్థితులకు చేరుతున్నారు.

ప్రభుత్వాలు ప్రజలందరికి ఉచితంగా విద్య, వైద్యం అందించ లేక పోయినప్పటికీ ఆయాసంస్థలలో ప్రజల వద్ద నుండి చేస్తున్న నిలువు దోపిడీని అరికట్టే అవకాశం ప్రభుత్వాలకు ఉంటుంది.

వైద్యానికి ఉపయోగించే మందులు అతి తక్కువ రేట్లతో ఉత్పత్తి అవుతున్న విషయం జగమెరిగిన సత్యమే,

లిక్కర్ షాపుల కంటే అధిక లాభాలు మెడికల్ షాపుల కు వస్తున్న విషయం తెలిసిన

విషయమే మెడికల్ షాపులలో అమ్ముతున్న మందులు ఎమ్మార్పీ రేట్లకు 25 శాతం తగ్గించి అమ్మినా, మెడికల్ షాపులకు ఆదాయం బాగానే ఉంటుంది.

ఈకారణం గానే తమ మందులు రిఫర్ చేసే

డాక్టర్లకు, అమ్ముతున్నమెడికల్ షాపుల వారికి విదేశీ ప్రయాణాలు, లక్షలాది రూపాయల పారితోషికాలు మందుల ఉత్పత్తి సంస్థల వారు సమర్పిస్తుంటారు.

ఈభారాన్నంతా అధిక ధరలకు మందులు కొనుగోలు చేసే రోగుల రూపంలో ఉన్న ప్రజలు భరించాల్సి వస్తోంది.

కోట్లాదిమంది ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న

ఈవిషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి తమ ప్రభుత్వాల ఏర్పాటుకు కారణమైన ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా విద్య, వైద్యం,మద్యం ద్వారా అధిక ఆదాయాలు పొందుతున్న సంస్థలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి అధిక (ధరలు) ఫీజులు వసూలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కోట్లాదిమంది ప్రజలు

పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ధన్యవాదములు

బిజెపి మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్.



రైతుల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 24వ విడత నిధులను విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హులైన రైతుల ఖాతాల్లో నేరుగా రూ.2,000 చొప్పున ఆర్థిక సహాయం జమ చేయడం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.రైతుల కష్టాలను గుర్తించి వారికి అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , కేంద్ర ప్రభుత్వానికి రైతుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు...

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 31, 2026



తెరపై పూజ కొత్త లవ్ స్టోరి?

ఫలితం ఏదైనా.. ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా సినిమాల్ని ఎంచుకుంటున్నారు కథానాయిక పూజా హెగ్డే. ప్రస్తుతం 'కాంచన 4' సహా పలు చిత్రాలతో బిజీగా ఉన్న ఆమె ఖాతాలో 'సంకీ' అనే సినిమా ఉన్న సంగతి తెలిసిందే. పూజ, బాలీవుడ్ కథానాయకుడు అహన్ శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. 'మిషన్ రాణిగంజ్' ఫేమ్ టిను సురేశ్ దేశాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణను శుక్రవారం నుంచి భోపాల్‌లో మొదలు పెట్టాలని చిత్రబృందం నిర్ణయించుకున్నట్లు సమాచారం. ప్రేమ, భావోద్వేగం, యాక్షన్.. లాంటి అంశాల మేళవింపుగా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో పూజ, అహన్‌ల మధ్య లవ్‌స్టోరీ, వారి కెమిస్ట్రీ తెరపై ప్రధాన ఆకర్షణగా కనిపించనుందని, వచ్చే ఏడాది ప్రథమార్ధంలో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

రోలర్ కోస్టర్ రైడ్ లాంటి సినిమా



రజత్ రాఘవ్, కాజల్, హాసిని సుధీర్ నాయకానాయికలుగా శరత్ తెరకెక్కించిన చిత్రం 'దాద్స్ లిటిల్ ఫ్రెండ్'. డి.దీపక్ నిర్మాత. బేబీ పరిణిత రుద్రరాజు కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా నవంబరు 27న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో టీజర్ విడుదల చేశారు. ఈ వేడుకకు ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పరిణితతో ఈ సినిమా తీసేందుకే దర్శక నిర్మాతలు పుట్టారనిపిస్తోంది. కచ్చితంగా ఆమెకి తెలుగు చిత్ర చరిత్రలో ఓ పేజీ ఉండబోతుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని.. దీని ద్వారా రజత్‌కి పేరు, డబ్బు అన్నీ వస్తాయని ఆకాంక్షిస్తున్నా" అన్నారు. "తండ్రీ కూతుళ్ల అనుబంధాలతో అల్లుకున్న చిత్రమిది. ఇందులో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. ఈ సినిమా కచ్చితంగా అందర్నీ అలరిస్తుందని నమ్ముతున్నా" అన్నారు దర్శకుడు శరత్. హీరో రజత్ రాఘవ్ మాట్లాడుతూ.. "ఇదొక రోలర్ కోస్టర్ రైడ్ లాంటి సినిమా. కుటుంబ విలువల్ని చాటి చెప్పేలా ఉంటుంది. ప్రతి ఫ్యామిలీకి తప్పక కనెక్ట్ అవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో దీపక్, రాకేశ్, బేబీ పరిణిత, మాస్టర్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన 'ఓరి నాయనో' చిత్రం!



ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టిన ప్రముఖ నిర్మాత వంశీ నందిపాటి.. తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించిన డా. అనిల్ విశ్వనాథ్

జన తెలంగాణ సినిమా

తెలుగు ప్రేక్షకులకు మరో ఆసక్తికరమైన చిత్రాన్ని అందించేందుకు 'ఓరి నాయనో' సిద్ధమవుతోంది. వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎస్. సాయి అభిషేక్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మణి తేజ గొంది దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శుభముహూర్తంలో ఘనంగా ప్రారంభమైంది.

ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి ముహూర్తపు షాట్‌కు తొలి క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించగా, 'పొలిమేర' ఫ్రాంచైజీ చిత్రాలతో గుర్తింపు పొందిన ప్రముఖ దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్ తొలి సన్నివేశానికి దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా నిర్మాత వంశీ నందిపాటి మాట్లాడుతూ, చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రేక్షకులను ఆకట్టుకునే ఆసక్తికరమైన కథాంశాలతో తెరకెక్కే సినిమాలు మంచి విజయాలను సాధిస్తాయని, 'ఓరి నాయనో' కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. చిత్రానికి అవసరమైన సందర్భాల్లో తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ, సినిమా నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, మంచి కంటెంట్‌తో పాటు అత్యుత్తమ నిర్మాణ విలువలతో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. కేవలం 25 రోజుల్లో చిత్రీకరణను పూర్తి చేయాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, వచ్చే ఫిబ్రవరి నెలలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.

అలాగే దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్ తన మిత్రుడు, నిర్మాత సాయి అభిషేక్ చేపట్టిన ఈ నూతన ప్రయత్నానికి అభినందనలు తెలియజేస్తూ, చిత్ర బృందం మొత్తానికి శుభాకాంక్షలు అందించారు. సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.

దర్శకుడు మణి తేజ గొంది మాట్లాడుతూ, "ప్రతి గొప్ప ప్రయాణం విశ్వాసంతోనే ప్రారంభమవుతుంది. 'ఓరి నాయనో' సినిమా షూటింగ్ ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉంది. నా హృదయానికి దగ్గరైన ఒక కథను ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లే దిశగా ఇది తొలి అడుగు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడంతో పాటు, గుర్తుండిపోయే పాత్రలు, భావోద్వేగభరితమైన క్షణాలతో ఈ చిత్రాన్ని రూపొందించేందుకు మా బృందం కృషి చేస్తుంది" అని తెలిపారు.

'జుజవతీఎ శ్రీఅటవ ఎఅశ్రీశ్రీ మ్లుజవ శాతీఅ.. మీఎఅశీ! వీశీఎవత్' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో రూపొందుతున్న ఈ చిత్రం వినోదంతో పాటు భావోద్వేగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రేక్షకుల ముందుకు రానుంది.

ప్రముఖుల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహం, చిత్ర బృందం నూతన ఉత్సాహంతో 'ఓరి నాయనో' తన సినీ ప్రయాణాన్ని ఘనంగా ప్రారంభించింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన వివరాలను చిత్ర బృందం వెల్లడించనుంది.

చిత్ర వివరాలు

బ్యానర్: వీరాంజనేయ ప్రొడక్షన్స్

నిర్మాత: ఎస్. సాయి అభిషేక్

'మండాడి' దర్శకుడితో.. సూర్య 49?



'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' విజయాలతో జోరుమీదున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన ఈ దీపావళికి 'సీన్'తో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఈలోగానే తన తదుపరి కొత్త సినిమా గురించి ఆసక్తికర చర్చ మొదలైంది. సూర్య తన 49వ చిత్రం కోసం 'మండాడి' ఫేమ్ మతిమారన్ పుగళేందితో చేతులు కలపనున్నట్లు సంకేతాలందుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన చర్చలు మొదలయ్యాయని.. మతిమారన్ చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో సూర్య సానుకూలంగా స్పందించారని సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే కలైపులి ఎస్.థాను నిర్మాణంలో ఈ చిత్రం పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇక మరోవైపు సూర్య 50వ సినిమాగా 'కరప్పు 2' సెట్స్‌పైకి వెళ్లే అవకాశమున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికి ఆయన టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో తన 48వ చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు.

శూర్పణఖ పాత్రను కొత్త కోణంలో చూపించబోతున్నాం: రకుల్



నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ' . ఇందులో శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా మేకర్స్ ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'జనస్థాన యువరాణి శూర్పణఖ..' అని పేర్కొంటూ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రకుల్.. తన పాత్ర గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

"శూర్పణఖ పాత్ర పోషించడం ఎంతో ప్రత్యేకమైన అనుభవం. రామాయణ యుద్ధానికి ప్రధాన కారణాల్లో శూర్పణఖ కూడా ఒకరు. చాలామందికి ఈ విషయం తెలియదు. ఆమెను అందరూ అపార్థం చేసుకున్నారు. ఈ సినిమాలో శూర్పణఖని కొత్త కోణంలో చూపించబోతున్నాం. అలాంటి పాత్రను పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది"

"తరతరాలుగా ప్రజల హృదయాల్లో నిలిచి, మన సంస్కృతిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఈ కథలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నా. ప్రేక్షకులు నా పాత్రను ఎప్పుడు చూస్తారా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఈ సినిమాతో భారతీయ చరిత్ర, సంస్కృతిని ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నాం. ఇలాంటి భిన్న కోణాలున్న పాత్రలో నటించడం ఆసక్తికరంగా అనిపించింది"

ఇక, ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటిస్తున్నారు. సన్నీ దేవోల్ హనుమంతుడి పాత్రలో కనిపించనున్నారు. హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 5న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



అలాంటి వాటిని పట్టించుకుంటే ముందుకెళ్లలేం!

"నా వృత్తిలో నేను చేసే పనిని ఒక సేవగా భావిస్తా. అలాగే చేస్తాను కూడా. బహుశా అందుకేనేమో నా సినిమాలు ప్రేక్షకులకు చేరువయ్యి వారి మెప్పు పొందుతున్నాన"ని అంటున్నారు అందాల తార తమన్నా. వైవిధ్యమైన పాత్రల్లో తనదైన నటనతో అలరిస్తూనే.. అవకాశం వచ్చినప్పుడల్లా ప్రత్యేక పాటలతో కుర్రకారుని ఉర్రూతలూగించే నాయికీమె. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఈ నాయిక ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన రూపంపై వస్తోన్న వ్యాఖ్యల గురించి మాట్లాడారు. "నా రూపంపై వచ్చే విమర్శలు, సోషల్ మీడియాలో ట్రోల్స్.. లాంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా నా వృత్తిపైనే దృష్టి పెడతాను. ఒక సృజనాత్మక వ్యక్తిగా.. మనం చేయాల్సిన అతి ముఖ్యమైన పని వినడమని అనుకుంటున్నా. విన్న విషయాల్లో దేనిని స్వీకరించాలి.. దేన్ని వదిలేయాలి అనేది అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. పైగా ఒక మహిళగా ఇలాంటి విషయాలకు ప్రాముఖ్యత ఇస్తూ పోతే.. జీవితంలో ముందుకెళ్లలేమనేది తెలుసుకోవాలి. అందుకే నేను విమర్శల వైపు అస్సలు చూడను. నా పని, నేను చేపట్టాలనుకున్న ప్రాజెక్టులే నా ప్రాధాన్యతలు" అని చెప్పుకొచ్చారు తమన్నా.

స్ఫూర్తినిచ్చే 'డియర్ ఆస్ట్రోనాట్'



"ఎవరైనా సరే ఎంత పెద్ద కలైనా కనొచ్చు.. దాన్ని సాకారం చేసుకోవచ్చు అనే గొప్ప సందేశాన్నిచ్చేలా రూపొందిన సినిమా 'డియర్ ఆస్ట్రోనాట్" అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. సౌమిత్, శ్రేయసి సేన్, కమల్ కామరాజు ప్రధాన పాత్రల్లో కార్తీక్ భాగ్యరాజ తెరకెక్కించిన చిత్రమిది. మనస్విని భాగ్యరాజ నిర్మించారు. గీతా భాస్కర్, చైత్ర ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ సినిమా నవంబరు 20న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం హైదరాబాద్‌లో ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. ఈ వేడుకకి దర్శకుడు శేఖర్ కమ్ముల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఆస్ట్రోనాట్ అవ్వాలనే కోరిక ఉండటం.. దాని చుట్టూ కథని అల్లుకుని సినిమా తీయడం బాగుంది. ఇది చాలా మంచి ప్రయోగం. సాంకేతికంగా ఇది చక్కటి నాణ్యతతో కనిపిస్తోంది. ఇదొక గొప్ప సినిమాగా నిలుస్తుందనే నమ్మకం కలుగుతోంది. దీన్ని అందరూ చూసి.. ఆశీర్వదించాలి" అన్నారు. "అందరికీ స్ఫూర్తినిచ్చే చిత్రమిది. ఓ అమ్మాయి.. వాళ్ల భావోద్వేగాల్ని చూపించే సినిమాగా ఉంటుంది" అన్నారు నటుడు కమల్ కామరాజు. ఈ కార్యక్రమంలో శరణ్య ప్రదీప్, కార్తిక్, గద్దం వీరు, మార్తాండ్ కె.వెంకటేశ్, గీతా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



భావోద్వేగాల మైలురాయి

"భావోద్వేగాలతో నిండిన అందమైన ప్రేమకథతో రూపొందిన సినిమా 'మైలురాయి'. ఇది తప్పకుండా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఉంటుంది" అన్నారు దర్శకుడు రఘువర్ధన్ కోట్ల. ఆయన తెరకెక్కించిన ఈ చిత్రంలో జగన్ యోగిరాజు, నవ్య చిట్యాల జంటగా నటించారు. శ్రీహన్సిక పెద్దిరెడ్డి నిర్మించారు. దేవీ ప్రసాద్, లక్ష్మణ్ మీసాల తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే నటుడు - నిర్మాత, ఏపీ శాసనమండలి సభ్యుడు, ఏపీ గ్రీన్ ఛైర్మన్ కొణిదెల నాగబాబు ఈ చిత్ర టైటిల్‌ని ఇటీవల ఆవిష్కరించారు. "ఇదొక మంచి రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా సినిమా. కచ్చితంగా అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నా. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం" అన్నారు దర్శక నిర్మాతలు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775